
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 05, జూన్ 2025 16 పేజీలు


## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



16లో...

# అటెండర్‌పై అధికారి జులుం

2లో..



- అంతటితో ఆగకుండా చెప్పుదెబ్బలు
- కాళ్ళు, చేతులు కట్టేసి భౌతికదాడి
- జిల్లా కలెక్టరేట్‌లో ఘటన
- ఆలస్యంగా వెలుగులోకి ..
- దాడి చేసిన అధికారిపై ఫిర్యాదు
- తప్పు కప్పిపుచ్చేందుకు యత్నిస్తున్న యంత్రాంగం

*భువనగిరి, ప్రభాతవార్త :*

ఉన్నతాధికారుల ఆదేశాలతో విధులు నిర్వహిస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగిపై ఓ శాఖ అధికారిణి జులుం ప్రదర్శించారు. లిఫ్ట్ ఎక్కకుండా ఆపేసిన అటెండర్‌పై దురుసుగా ప్రవర్తించారు. అంతటితో ఆగకుండా సదరు బాధిత అటెండర్‌ను గళ్ళా పట్టి లాక్కెళ్ళి కాళ్ళు చేతులను వైర్లతో కట్టేసి నిర్బంధించారు. ఆపై తన కాలి చెప్పుతో భౌతికంగా దాడికి పాల్పడి తిరిగి తానే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనతో మనస్పర్ధానికి గురైన బాధిత అటెండర్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సంచలనం సృష్టించేలా ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల రోజున చోటుచేసుకోవడం గమనార్హం. అటెండర్ - అధికారిణి మధ్య చోటుచేసుకున్న వివాదం బయటకు పొక్కితే పరువు పోతుందని భావించిన ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని కప్పి పుచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

# తీరనున్న చిరకాల స్వప్నం

2లో..

- నెరవేరనున్న అన్నదాతల సాగునీటి కష్టాలు
- నియోజకవర్గ అభివృద్ధిపై నిధులు రాబట్టేందుకు బీర్ల సక్సెస్
- సభ సక్సెస్ కోసం నేతలతో కసరత్తు..
- ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక
- అభినందన సభలో మరిన్ని వరాలను కోరనున్న ఎమ్మెల్యే బీర్ల

*ప్రభాతవార్త - భువనగిరి*





# నిరుద్యోగ యువతలో నిరాశ

2లో..

నేడు జరిగే మంత్రివర్గ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం

- యూనిట్ల పంపిణీ వాయిదా
- ఉత్తర్వుల కోసం ఎదురుచూపులు
- రాజీవ్ యువ వికాసం పథకానికి భారీగా దరఖాస్తులు
- లోతుగా దరఖాస్తుల పరిశీలనకు నిర్ణయం




*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

చదువుకునే వారి సంఖ్య పెరుగుతుంది. ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులు, యువతి యువకులు చదువులు పూర్తిచేసుకుని డిగ్రీలు పొందుతున్నారు. చదువుకున్న యువతకు అనుగుణంగా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు.



# శిశు మరణాలు తగ్గించడాన్ని సవాల్‌గా తీసుకోవాలి...

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

8లో...

*నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త. జూన్ 4*

రైతులకు భూములపై హక్కులు కల్పించేందుకే..

# భూభారతి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు.



*వలిగొండ జూన్ 4 ప్రభాతవార్త :*

రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించిందికే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని,భూభారతి చట్టం రైతుల సమస్యలు పరిష్కరించేందుకే పని చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండలంలోని నాగారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టమని అన్నారు.ఈ సందర్భంగా ఆయన సమస్యల దరఖాస్తులను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

2లో..

# నిరుద్యోగ యువతలో నిరాశ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

చదువుకునే వారి సంఖ్య పెరుగుతుంది. ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులు, యువతి యువకులు చదువులు పూర్తిచేసుకుని డిగ్రీలు పొందుతున్నారు. చదువుకున్న యువతకు అనుగుణంగా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. ఈ నేపథ్యంలోనే ఎంతోమంది యువత ఉపాధి అవకాశాలపై దృష్టి సారిస్తున్నారు. ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ జీవితంలో స్థిరపడుతున్నారు. ఆ తర్వాత వివాహాలు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో పెట్టుబడి సాయం అందించేందుకు గాను ఈ పథకాన్ని ప్రవేశపెట్టి దరఖాస్తులను స్వీకరించారు. అర్హులను ఎంపిక చేశారు. జాబితాలను ఆయా బ్యాంకులకు పంపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2న పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఊహించని విధంగా ఒక్కసారిగా పథక ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వము ప్రకటించటంతో నిరుద్యోగుల్లో నిరాశ నెలకొంది. తమకు పెట్టుబడి సాయం అందుతుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వారికి నిరాశే ఎదురయింది. వ్యవసాయ రంగంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువత ఆర్థిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికను ప్రభుత్వము రూపొందించి అందుకు అనుగుణంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. లబ్ధిదారుల ఎంపిక కూడా పారదర్శకంగా ఉండాలని నిర్ణయించింది. యూనిట్ల పంపిణీ నాలుగు కేటగిరీలుగా ప్రభుత్వము విభజించింది. 50 వేల లోపు పరిమితి యూనిట్ లను కేటగిరి1 గా నిర్ణయించారు. లక్ష రూపాయల లోపు వాటిని కేటగిరి2 గా నిర్ణయించారు. లక్ష రూపాయల నుంచి 2 లక్షల పరిమితి ఉన్న యూనిట్లను కేటగిరి3 గా నిర్ణయించారు. రెండు లక్షల రూపాయల నుంచి 4 లక్షల మధ్య ఉన్న యూనిట్లను కేటగిరి 4 గా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కేటగిరి1, కేటగిరి2 లోని అర్హులకు తొలి విడత కింద మంజూరు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వము నిర్ణయించింది. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టి దరఖాస్తుల స్వీకరణ మార్చి 17న ప్రారంభించింది. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులను స్వీకరించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వాటన్నిటిని పరిశీలించిన అధికారులు జాబితాలను సిద్ధం చేసి బ్యాంకులకు పంపారు. ముందుగా కేటగిరి 1,2 పరిధిలో ఎంపికైన వారికి మంజూరు పత్రాలను జూన్ రెండున అందజేయాలని నిర్ణయించి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వము వాయిదా వేసినట్లు చర్చించుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాలు 486 గ్రామాలు ఐదు మున్సిపాలిటీల పరిధిలో 60,304 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి16,376 దరఖాస్తులు రాగా, ఎస్టీ ల నుండి 8947 దరఖాస్తులు వచ్చాయి. బీసీ వర్గాల నుండి 29,112 దరఖాస్తులు వచ్చాయి. ఈ బీసీ వర్గాల నుండి 1,838 దరఖాస్తులు, ముస్లిం మైనార్టీల నుండి 3935 దరఖాస్తులు మొత్తం 60,304 దరఖాస్తులు వచ్చాయి. మొదటగా ప్రభుత్వము దరఖాసుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం ఐదు విడతల్లో అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణయించిన కేటగిరీల ప్రకారము మంజూరు పత్రాలు జూన్ 9 నాటికి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈనెల 15 లోపు శిక్షణ ఇవ్వాలని అనుకున్నారు. ఈ నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అనుకున్నారు. వాయిదా వేయడంతో నిరుద్యోగ యువత నిరాశ చెందారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. నేడు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో రాజీవ్ యువ వికాస పథకం అమలుపై ముఖ్యమంత్రి, మంత్రులు చర్చించనున్నారు. ఆ తర్వాత ఎప్పటినుంచి పథకాన్ని ప్రారంభించాలి అనే విషయమై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ నెల 2 న మంజూరు పత్రాలు ఇవ్వడాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పథకం వాయిదా వేయడంతో నిరుద్యోగ యువతలో సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామం నుండి యువత రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకున్నారు.ఆయా జిల్లాల స్థాయిలో అధికారులు కూడా ప్రస్తుతం ఈ పథక విషయమై చర్చించడం లేదు. ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చిన తర్వాతే ముందుకెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. వచ్చిన దరఖాస్తులను మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందించాలని ప్రభుత్వము భావిస్తుంది. నేడు జరగనున్న మంత్రివర్గ సమావేశంలో స్పష్టత వస్తే యువతలో నెలకొన్న ఉత్కంఠతకు తెరపడనుంది. పథకం అమలు చేయడం ఖాయమని కాకపోతే కొంత ఆలస్యం జరగవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇది ఇలా ఉండగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం కార్యక్రమం కూడా వేగవంతమైంది. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో గృహాల నిర్మాణ పనులు

# అటెండర్‌పై అధికారి జులుం

*భువనగిరి, ప్రభాతవార్త :*

ఉన్నతాధికారుల ఆదేశాలతో విధులు నిర్వహిస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగిపై ఓ శాఖ అధికారిణి జులుం ప్రదర్శించారు. లిఫ్ట్ ఎక్కకుండా ఆపేసిన అటెండర్‌పై దురుసుగా ప్రవర్తించారు. అంతటితో ఆగకుండా సదరు బాధిత అటెండర్‌ను గళ్ళా పట్టి లాక్కెళ్ళి కాళ్ళు చేతులను వైర్లతో కట్టేసి నిర్బంధించారు. ఆపై తన కాలి చెప్పుతో భౌతికంగా దాడికి పాల్పడి తిరిగి తానే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనతో మనస్థాపానికి గురైన బాధిత అటెండర్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సంచలనం సృష్టించేలా ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల రోజున చోటుచేసుకోవడం గమనార్హం. అటెండర్ – అధికారిణి మధ్య చోటుచేసుకున్న వివాదం బయటకు పొక్కితే పరువు పోతుందని భావించిన ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని కప్పి పుచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. బాధిత అటెండర్ జరిగిన ఘటన పట్ల రెవెన్యూ ఉద్యోగుల సంఘాలు తీవ్రంగా పరిగణించి దాడికి పాల్పడ్డ అధికారిణిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి ...

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణకు శాసనమండలి చైర్మన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. పతాకావిష్కరణ అనంతరం కలెక్టరేట్‌లోని రెండవ అంతస్తులో మర్యాదపూర్వకంగా ఏర్పాటు చేసిన తేనేటి విందుకు శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులు వెళ్ళారు. ఆ సమయంలో రెండవ అంతస్తుకు ఎవరికి లిఫ్ట్ ద్వారా రానివ్వకుండా చూడాలని ఎఫ్, జీ సెక్షన్‌లో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మేరుగు కృష్ణను అధికారులు అప్రమత్తం చేశారు. అధికారుల ఆదేశాల మేరకు కృష్ణ లిఫ్ట్ కాపల విధులు నిర్వర్తిస్తున్నారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన షెడ్యూల్ కులాల అభివృద్ధి సహాయ సంక్షేమ అధికారిణి తారాబాయి లిఫ్ట్ వద్దకు వచ్చి లిఫ్ట్‌లో పై అంతస్తుకు వెళ్ళేందుకు సిద్ధమయ్యారు. అయితే పై అంతస్తులో శాసనమండలి చైర్మన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం నడుస్తుందని, లిఫ్ట్ ద్వారా అక్కడికి ఎవరిని రాకుండా చూడాలని తనను ఉన్నతాధికారులు ఆదేశించారని కృష్ణ అడ్డు చెప్పారు. దీంతో ఎస్‌డబ్ల్యూవో తారాబాయి కృష్ణపై తీవ్ర ఆక్రోశం వెళ్లగక్కారు. అటెండర్ మెరుగు కృష్ణపై రుసరుసలాడారు. నేను ఎవరినో తెలియదా ...? నన్నే లిఫ్ట్ ద్వారా వెళ్ళకుండా ఆపుతావా ...? అంటూ దురుసుగా ప్రవర్తించింది. అయితే విందు కార్యక్రమం ముగిసిన అనంతరం అతిథులు, అధికారులు వెళ్ళిపోయిన తరువాత అటెండర్ వద్దకు వచ్చిన తారాబాయి అతనిపై మరోసారి కోపంతో ఊగిపోయారు. అంతటితో ఆగకుండా కృష్ణ చొక్కా కాలర్ పట్టుకుని తన కార్యాలయంలోకి లాక్కెళ్లారు. కార్యాలయంలో పనిచేసే కింది సిబ్బంది సహకారంతో కాళ్ళు చేతులు కట్టేసి నిర్బంధించారు. తన కాలి చెప్పుతో కృష్ణపై భౌతిక దాడికి దిగి పైగా అటెండర్ కృష్ణపైనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనను కృష్ణ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా విన్నవించుకున్నాడు. తక్షణమే స్పందించిన జాయింట్ కలెక్టర్ జరిగిన సంఘటనపై విచారణ నివేదికను తెప్పించుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించినప్పటికీ ఘటన వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటుండడం గమనార్హం. అటెండర్ కృష్ణకు జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. ఇదే విషయంపై ఏఎస్‌డబ్ల్యూవోను తారాబాయిను ప్రభాతవార్త ప్రతినిధి వివరణ కోరేందుకు టెలిఫోన్‌లో సంప్రదించగా ... వివరాలు వెల్లడించడానికి నిరాకరించి ఫోన్ కట్ చేశారు.



# తీరనున్న చిరకాల స్వప్నం

*ప్రభాతవార్త - భువనగిరి*

తాగు, సాగునీరు లేక ఎడారిగా మారిన ఆలేరు నియోజకవర్గంను సస్యశ్యామలంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేస్తున్న కృషి ఫలిస్తున్నట్లు కన్పిస్తుంది. దశాబ్దాల తరబడి నుంచి నియోజవకర్గ ప్రజలు ఎదురు చూస్తున్న సాగునీటి కాలువ చిరకాల వాంఛ త్వరలో నెరవేరనుంది. గందమల్ల రిజర్వాయర్ రూపురేఖలను మార్చేందుకు ముంపు గ్రామాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యేక దృష్టి సారించి రిజర్వాయర్ సామర్థ్యంను తగ్గించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చ జెండా ఊపేందుకు బీర్ల అయిలయ్య చూపిన చొరవ ఫలించినట్లు కన్పిస్తుంది. నియోజకవర్గంలో రూ.1500 కోట్ల పై చిలుకు అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ తీసుకోవడంతో పాటు అందుకు సంబంధించిన పనులను ప్రారంభించుకునేలా స్వాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపనలు చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. సాగు, తాగునీటి కాలువలు లేని ఆలేరు నియోజవకర్గంను సస్యశ్యామలంగా తీర్చిదిద్దడం కోసం స్థానిక ఎమ్మెల్యే సిఎంతో ఉన్న సన్నిహిత సంబంధాల మేరకు కాలువ వర్షం కురిపించుకునేందుకు అడుగులు వేస్తున్నట్లు కన్పిస్తుంది. వాస్తవంగా గందమల్ల రిజర్వాయర్‌తో పాటు అసంపూర్తిగా నిల్చిపోయిన నవాబుపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసుకునేందుకు, అతుకుల బొంతలు, గతుకుల రోడ్డుగా మారిన రహదారులను పక్కా రోడ్లుగా మార్చుకునేందుకు రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో సుమారుగా రూ.వంద కోట్ల నిధులను మంజూరు చేయించుకోగలిగారు. గందమల్ల రిజర్వాయర్ చిరకాల వాంఛ నెరవేర్చేందుకు ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సుమారుగా రూ.700 కోట్ల నిధులను మంజూరు చేసుకోవడంతో పాటు అందుకు సంబంధించిన జిఒలను జారీ చేయించుకున్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చొరవతో దాసరపల్లిలో, ఆలేరు వేర్ హౌస్ గోదాముల నిర్మాణాలకు సుమారుగా రూ.50 కోట్ల నిధులను మంజూరు చేయించుకున్నట్లు సమాచారం. శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్ర సన్నిదిలో మెడికల్ కళాశాల నిర్మాహణకు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో రూ.183 కోట్లు, టెంపుల్ సిటీ అభివృద్ధి కోసం రూ.వంద కోట్లు, వేద పాఠశాల నిర్వాహణ కోసం మరో రూ.40 కోట్ల నిధులను పట్టుబట్టి స్థానిక ఎమ్మెల్యే సిఎం రేవంత్‌రెడ్డితో నిధులు మంజూరు చేయించుకున్నారు. నూతనంగా ఏర్పడిన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో పోలీస్ స్టేషన్, తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు ఇతర మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు నిధులు మంజూరు చేయించుకుని, తుర్కపల్లి మండలంలో ఈ నెల 6న పర్యటించనున్న సిఎం చేతుల మీదుగా శంఖుస్థాపనలు చేయించుకునేలా కసరత్తు పూర్తి చేసుకున్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కింద రూ.200 కోట్లు మంజూరు చేయించారు. ఒకవైపు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయించుకోవడంతో పాటు సిఎం సభను విజయవంతం చేసి ఆలేరు నియోజవర్గ అభివృద్ధిపై నిధుల వరద కురిపించుకునేలా బీర్ల అయిలయ్య అటు అధికార యంత్రాంగంతో పాటు ఇటు పార్టీ క్రియాశీలక నేతలతో నిరంతరం సమన్వయం చేస్తున్నారు.

**నియోజకవర్గంను సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతా :** ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ ( బీర్ల అయిలయ్య ఫోటోను వాడగలరు.)

సాగు, తాగునీటి వనరులను రప్పించుకుని ఆలేరు నియోజకవర్గంను సస్యశ్యామలంగా తీర్చిదిద్దుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు గందమల్ల రిజర్వాయర్ రూపురేఖలను మార్చేందుకు సిఎం రేవంత్‌రెడ్డి రూ.700 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని, రేపు ఈ పనులకు సిఎం చేతుల మీదుగా శంఖుస్థాపన చేయనున్నారన్నారు. తిరుమలాపురంలో నిర్వహించబోయే బహిరంగ సభకు 60 వేల పైచిలుకు జన సమీకరణ చేయడం జరుగుతుందని, సిఎం సభకు భారీ సంఖ్యలో పార్టీ కార్యాకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే భూ భారతి చట్టం అమలుపరుస్తుంది..

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

*వలిగొండ జూన్ 4 ప్రభాతవార్త :*

రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించిందికే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని,భూభారతి చట్టం రైతుల సమస్యలు పరిష్కరించేందుకే పని చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండలంలోని నాగారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టమని అన్నారు.ఈ సందర్భంగా ఆయన సమస్యల దరఖాస్తులను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి విచారణ కోసం వచ్చే వారి కి రెవిన్యూ బృందాలకు రైతులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు బెలిదే నాగేశ్వర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు. బుధవారం రోజు న వలిగొండ మండలం నాగారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొని భూ సమస్యలపై దరఖాస్తులను పరిశీలించారు. ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# రాజమండ్రి నుండి హైదరాబాద్ కు తరలిస్తున్న 17 గోవులను పట్టుకున్న గోరక్షక దళం

### చల్లూరు ధ్యాన్ ఫౌండేషన్ గోశాలకు తరలింపు.......
### బక్రీదు సందర్భంగా అక్రమంగా గోవులు తరలుతున్నాయని పోలీసుల నిర్ధారణ......

*రాజపేట, జూన్ 4 ప్రభాతవార్త*

బక్రీద్ పండుగ పురస్కరించుకొని అక్రమంగా తరలిస్తున్న గోవులను గోరక్షక దళం పట్టుకొని పోలీసులకు అప్పగించగా రాజపేట మండలం చల్లూరు గ్రామ పరిధిలోని ధ్యాన్ ఫౌండేషన్ గోశాలకు బుధవారం రాత్రి తరలించారు. రాజమండ్రి నుండి హైదరాబాదుకు ప్రత్యేక ఐచర్ వాహనము టీజీ 12మ 1593 వాహనంలో పగడ్బందీగా దొంగతనంగా 17 ఆవులు దూడలు తరలిస్తుండగా ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో పోలీసులు, ప్రత్యేక బృందం భువనగిరి పట్టణ పోలీసు బృందం చాకచక్యంతో పట్టుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు 17 గోవులను చల్లూరు ధ్యాన్ ఫౌండేషన్ గోశాలకు తరలించారు. గోశాల ఇన్చార్జి పూనమ్ కు అప్పగించారు. చుట్టూ గడ్డితో ప్యాక్ చేసి తరలించడానికి చేసిన ప్రయత్నం విఫలమైంది. దొంగ చాటుగా ఆవులను తరలిస్తున్న విధానాన్ని చూసిన వారు అవాక్కయ్యారు.



కాగా వాహనంలో గోవుల పరిస్థితిని చూసి బాధను వ్యక్తం చేశారు. వాహనంలో గోవులను తరలిస్తున్న సందర్భంగా ఆరు గోవులు తీవ్రంగా గాయపడి లేవలేని స్థితికి చేరుకున్నాయి. బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ కోసం ఆవులను తరలిస్తున్నట్లు పోలీసులు నిర్ధారణ చేసుకున్నారు.

# కరాటే గోల్డ్ మెడల్స్ సాధించిన నిడమనూరు విద్యార్థులు

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 4*



ఖమ్మం జిల్లా కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో జరిగిన సుమన్ షాటు ఖాన్ స్పోర్ట్స్ కరాటే డు అకాడమీ ఇండియా ఆధ్వర్యంలోజూన్ నెల 1న నిర్వహించిన 30వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నిడమనూరు నుండి గోల్డ్, సిల్వర్, గ్రౌండ్ మెడల్స్ ను విద్యార్థులు సాధించాలని సుమన్ షాట్ కాన్ స్పోర్ట్స్ కరాటే డు అకాడమీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కరాటే కోచ్ పోతుగంటి శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో అవార్డును సాధించిన విద్యార్థులను తహసిల్దార్ జై కృష్ణయ్య, ఎస్సై ఉప్పు సురేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అండర్ టెన్ ఇయర్స్ బాలికల విభాగంలో వీణ జీవశ్రీ ధరణి గోల్డ్ మెడల్ సాధించగా అండర్14 ఇయర్స్ విభాగంలో బాలికలు పోతుగంటి రూప, పోలేపల్లి లక్ష్మీ, గోల్డ్ సాధించగా అండర్14 ఇయర్స్ బాలుర విభాగంలో ఆవుల రామ్ చరణ్, మాధవ సాయి, అజిత్ శివ శంకర్ గోల్డ్ మెడల్స్ సాధించారు. సిల్వర్ విభాగంలో దీక్షిత గాయత్రి శ్రీ చరణ్ మోహన్ వీర్ హేమంత్ సాధించ గా జగదీష్ చంద్ర, చందర్ తేజస్విని లాస్య ప్రియ మహేశ్వరి భవ్య విజయలక్ష్మి తన్మయి శ్రీ ఉన్నారు. వీరందరికీ సినీ హీరో ప్రణీత్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఉద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్లు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలలో భూభారతి సదస్సులను నిర్వహించాలి

*చొప్పదండి ప్రభాతవార్త,*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ఇన్చార్జి మాజీ మండల శాఖ అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహిస్తే మిగిలిన గ్రామాల ప్రజలు ఇబ్బందుల గురవుతారని అన్ని సమస్యలు చెప్పుకునే అవకాశం వారికి రాదని గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తేనే వారి సమస్యలు చెప్పుకునేందుకు వీలవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు

# ఘనంగా సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం

*హుజూర్ నగర్ రూరల్, జూన్04, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి లక్ష్మణ సహిత ఆంజనేయ ధ్వజ శికర ప్రతిష్టా మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విగ్నేశ్వర పూజ, దేవాలయ ప్రవేశం ,యంత్ర స్థాపన, ప్రతిష్ట బింబస్థాపన, మహా పూర్ణాహుతి ,వేద స్వస్తి జరిపారు . అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు . తదుపరి శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు . కార్య కమంలో ఆలయ చైర్మన్ యల్లం శెట్టి మంగులు, ధర్మకర్తలు కమతం సత్యనారాయణ , మేడి నారాయణమ్మ ,ఎలక రాజుల నాగయ్య ,ఎక్స్ అఫీషియో మెంబర్ దామోదరాచార్యులు , ఈఓ గుజ్జుల కొండారెడ్డి , హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ,దేవాలయ ప్రతిష్ట



నిర్వహణ కమిటీ సభ్యులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కాసర్ల నాగేశ్వరరావు, కడియాల రమేష్ ,వీరస్వామి ,కిరణ్ , మేడి రాము ,శివ ,కందుల సైదిరెడ్డి ,గురువారెడ్డి ,సంతోష్ రెడ్డి,గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో యాచకుని మృతి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 4*



బుధవారము తెల్లవారుజామున నాగార్జునసాగర్ పైలాన్ బైపాస్ నందు గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వల్ల యాచకుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. చుట్టుపక్కల వారిని విచారించగా అతడు గత వారం రోజులుగా పైలాన్ లో సంచరిస్తూ భిక్షాటన చేస్తూ ఫుట్ పాత్ పై పడుకుంటూ జీవిస్తున్నాడు అని,అతని వయసు సుమారు 70 సంవత్సరాలు ఉండి హిందీ మాట్లాడుతున్నాడు అని తెలపడం జరిగింది. అతని ఆచూకీ తెలిసిన యెడల విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ సెల్ నెంబర్ నెంబర్ కి....8712670197 తెలియపరచగలరు.

# రోడ్డు ప్రమాదం లో హెడ్ కానిస్టేబుల్ మృతి

*మాడుగులపల్లి, జూన్ 04ప్రభాత వార్త*



మండలంలోని, ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన బోల్లేపల్లి సైదులు గౌడ్ (47) కనగల్ పోలీస్ స్టేషన్ లో, హెడ్ కానిస్టేబుల్ గా, విధులు నిర్వహిస్తూ , జీ చెన్నారం లో పిటిషన్ ఇచ్చి తిరిగి స్టేషన్ కు బైక్ పై వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదం లో మరణించగా, విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు .అయన మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకుంటుందని మాట్లాడారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అందెం యాదయ్య తదితరులున్నారు

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి, మరో ముగ్గురికి గాయాలు

*చౌటుప్పల్, జూన్ 4 ప్రభాత వార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ క్రాస్ రోడ్ వద్ద బుధవారం సాయంత్రం హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న రెండు కార్లను వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ కార్లను ఢీకొట్టడంతో ఒక కారులో ప్రయాణిస్తున్న సికింద్రాబాద్ కు చెందిన నరిశెట్టి శ్రావణి (29) కారులో ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడి మరణించింది. ప్రమాదానికి గురైన కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని కారులో నుండి మృతదేహాన్ని జెసిబి సహాయంతో బయటకు తీసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని జర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదం సంభవించడంతో జామ్ అయిన ట్రాఫిక్ ను పోలీసులు క్లియర్ చేశారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

### మండల తహసీల్దార్ నవీన్ కుమార్

**చొప్పదండి ప్రభాత వార్త,**రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామపంచాయతీలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు.నూతన భూభారతి చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 20 వరకు మండలంలోని



అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ లు త్రిపాల్ సింగ్, జి. మొహన్ రెడ్డి కొలిమికుంట మాజీ సర్పంచ్ శ్రీ. తాళ్ళపల్లి సుజాత శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కోటేష్ వార్డు సభ్యులు, గ్రామ రైతులు ప్రజలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ, జూన్ 4, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను గ్రామాలలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వాజిద్ అలీ పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు సదస్సులలో భాగంగా రెండవ రోజు బుధవారం మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో సదస్సులోఅందించాలన్నారు.అర్జీలను పరిశీలించి రైతులకు సత్వర న్యాయం చేస్తామన్నారు. మండలంలోని రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, మాజీ సర్పంచ్ సాదినేని లీలా అప్పారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునుగుంట్ల శ్రీనివాసరావు, కనగాల నాగేశ్వరరావు, మల్లెల బ్రహ్మయ్య,మల్లెల పుల్లయ్య, రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## రామాపురంలో రెవెన్యూ సదస్సు

నడిగూడెం, జూన్ 4, ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలువురు రైతులు భూ సమస్యలకు దరఖాస్తులు చేసుకున్నారు. తహసిల్దార్ సరిత మాట్లాడుతూ రైతులు సదస్సుకు హాజరై సమస్యలను విన్నవించాలని వారి ఇబ్బందులు తొలుగుతాయన్నారు. అధికారులు వచ్చినందున భూ సమస్యలకు దరఖాస్తులను అందజేయాలన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి పై సమీక్ష సమావేశం



యాదగిరిగుట్ట జూన్ 4 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధిపై బుధవారం ఆలయ అతిథి గృహంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు యాదాద్రి భువనగిరి జిల్లా అన్ని శాఖల అధికారులతో ఆలయ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.. ఈ సందర్భంగా



మాట్లాడుతూ ఈనెల ఆరో తారీకు ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఉంచారని తెలిపారు..ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు కొండపై ఒక రోజు నిద్రించే విధంగా అన్ని విధాల సౌకర్యాలతో కొండపైన పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయుటకు దేవాదాయ శాఖ కమిషనర్ యాదాద్రి ఆలయ ఈవో వెంకట్రావు రెండువందలముప్పై కోట్ల తో తయారుచేసిన పవర్ ప్రాజెక్ట్ రిపోర్టుపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ పవర్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ని ఈనెల ఆరో తారీకు జరగనున్న సభా సమావేశంలో ముఖ్యమంత్రితో చర్చించి అనుమతి పొందనున్నట్లు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఆలయ ఈఓ. వెంకట్రావు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, దేవస్థాన, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి

మునగాల జూన్ 4 ప్రభాతవార్త



ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలని మునగాల మండల కేంద్రంలో అంగన్వాడీ 4 నిర్వాహకులు జి.సంధ్యారాణి కోరారు . బుధవారం గ్రామంలో ఇంటింటి అంగన్వాడి ప్రచారంలో భాగంగా మన ఊరు మన అంగన్వాడి సెంటర్ పై ప్రజలకు చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించేటటువంటి పోషక విలువలు కలిగిన ఆహారం అందించే విధానాన్ని వివరించారు. గ్రామంలోని అంగన్వాడీలను చిన్న పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో పాటు పునాది విద్య అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సెంటర్ పరిధిలో అంగన్వాడి అడ్మిషన్ల నమోదు చేశారు.

## ఇంకుడు గుంతల నిర్మాణం

నడిగూడెం, జూన్ 4, ప్రభాతవార్త:
గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణం జరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, విద్యాసంస్థల్లో ఖాళీ స్థలాల్లో, గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నారు. ఉపాధి హామీ అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షి స్తున్నారు. భూగర్భ నీటిమట్టం పెంచుకునేందుకు ఇంకుడు గుంతలు దోహదపడతాయి. ఈ క్రమంలోనే మండలానికి ఇంకుడు గుంతలు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. వర్షపు నీరు, వృధాగా పోతున్న నీరు ఇంకుడు గుంతల్లోకి ప్రవహిస్తే భూమిలోకి ఇంకి భూగర్భ నీటిమట్టం పెరుగుతుంది. దీంతో వీటి నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అదేవిధంగా పశువుల పాకల నిర్మాణం కూడా ఉపాధి పథకం కింద పనులు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో ఎంతో మంది రైతులు తమ పశువులను ఆరుబయట ఖాళీ స్థలాల్లో కట్టివేస్తున్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పశువులకు ఇబ్బంది కలుగుతుంది. ఈ క్రమంలోనే ఉపాధి పథకం కింద గ్రామాల్లో పశువుల పాకల నిర్మాణము చేపడుతుండడంతో పశువులకు సౌకర్యం కలగనుంది.

## పాఠశాలలకు చేరుతున్న పాఠ్యపుస్తకాలు

నడిగూడెం, జూన్ 4, ప్రభాతవార్త:
వేసవి సెలవుల అనంతరం విద్యా సంవత్సరం ఈనెల 12న ప్రారంభం కానుంది. పాఠశాలలు పున ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. వేసవి సెలవుల్లోనే జిల్లా కేంద్రానికి పాఠ్యపుస్తకాలు చేరాయి. మొదటి విడతగా 70 నుంచి 80 శాతం వరకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రం నుండి ఆయా మండలాల ఎంఆర్సి సెంటర్లుకు చేరాయి. అక్కడనుండి ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను చేరుస్తున్నారు. పాఠశాలల పున ప్రారంభం రోజున విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో 1,022 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఆయా ఆయా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను చేరుస్తున్నారు.

## లేబర్ కోడులను రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదు




మునగాల జూన్ 4 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడులను రద్దు చేసేంత వరకు కార్మికులంతా ఐక్య పోరాటాలతో ముందుకు సాగుతామని, అందులో భాగంగానే జులై తొమ్మిదిన దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రంలో జరిగిన సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదకొండు సంవత్సరాలు ఏలుబడిలో దేశాన్ని కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చేందుకు కార్మిక చట్టాలను కుదించి కార్మిక హక్కులను కాలరాసే నిర్ణయాలను మోడీ ప్రభుత్వం తీసుకుందని ఆయన ఆరోపించారు.ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు ఉపాధ్యక్షుడు యాలక సోమన్న, బచ్చలకూర స్వరాజ్యం,కనకయ్య ,డి. నాగరాజు, మైసయ్య, నరేష్,బి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.




## అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జూన్ 4, ప్రభాతవార్త:
జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో ఖాళీగా ఉన్న పోస్టులలో బోధించేందుకుగాను అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు దరఖాస్తులు ఈనెల 9 వ తేదీ సాయంత్రం 4.00 గంటల లోపు చేసుకోవాలని జిల్లా గురుకుల విద్యాలయాల సంస్థ సమన్వయ అధికారిణి, ఇమాంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. పద్మ తెలిపారు. మహిళా అభ్యర్థిని లు మాత్రమే దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు అన్నారు. ఇమాంపేట బాలికల గురుకుల పాఠశాలలో జూనియర్ లెక్చరర్ ఇంగ్లీష్, జూనియర్ లెక్చరర్ గణితం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. జాజిరెడ్డిగూడెం గురుకుల బాలికల పాఠశాలలో గణితం లెక్చరర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. తుంగతుర్తి గురుకుల బాలికల పాఠశాలలో జూనియర్ లెక్చరర్ అర్థశాస్త్రం, పిజిటి ఇంగ్లీష్, పిజిటి గణితం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని అదేవిధంగా బిఈడి పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు. ఆంగ్ల భాష పరిజ్ఞానము కలిగి ఉండాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయాలన్నారు. వెంటనే ఇమాంపేట గురుకుల పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని వివరాలకు ఇమాంపేట పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన



నడిగూడెం, జూన్ 4, ప్రభాతవార్త:
మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశవపురం గ్రామాలలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి సింగ్ పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఏ పనులు చేపట్టారు కూలీలను అడిగి తెలుసుకున్నారు. పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నర్సరీలను పరిశీలించి వనమహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ ను చూశారు. తడి, పొడి చెత్త వేరు చేసి కంపోస్ట్ ఎరువులను తయారు చేయాలని సూచించారు. ఎరువుల తయారీతో గ్రామాలకు ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి



మునగాల జూన్ 4 ప్రభాతవార్త
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గణపవరం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన ధరణి స్థానంలో ప్రస్తుత ప్రభుత్వం భూభారతి ప్రత్యేక వ్యవస్థ తో రైతుల భూ సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యం కోసం పనిచేస్తుందని తెలిపారు.గ్రామీణ స్థాయిలో స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి గ్రామంలో ఈ వారం రోజులు నిర్వహిస్తున్న భూభారతి గ్రామీణ సదస్సుల్లో ప్రత్యేక దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రెండవ రోజు గణపవరం రెవెన్యూ పరిధిలో స్థానిక రైతుల నుంచి 38 దరఖాస్తులు అందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, ఆర్ఐ రామారావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ స్థానిక రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## గొల్ల కుర్మలకు నగదు బదిలీ ప్రారంభించాలి

*భువనగిరి రూరల్ జూన్ 04 ప్రభాతవార్త :*

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గొల్ల కుర్మలకు ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ పథకం వెంటనే ప్రారంభించాలని గొర్రెల,మేకల పెంపందార్ల సంఘం భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం భువనగిరిలోని టియస్జీవో భవనంలో దేవునూరి బాలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మద్దెపురం రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13 వేల యూనిట్లు రావాల్సి ఉందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి యేడాదిన్నర దాటినా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప హామీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు.యాదాద్రి జిల్లాలో 342 మంది 43,750 రూపాయల చొప్పున నాలుగేళ్ళ క్రితం డీడీలు తీసి కలెక్టర్ ఖాతాలో జమ చేయగా ప్రస్తుత ప్రభుత్వం వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా పశుసంవర్ధక




శాఖలో ఖాళీగా 42 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,పశు వైద్యశాలల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా కోసం గొల్ల కుర్మలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా,ఉపాధ్యక్షులు మద్దెపురం బాలనర్సిహ్మా,జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీనివాస్,తెల్జూరి మల్లేష్,మన్నెబోయిన రాజలింగం మండల కార్యదర్శి పాక జహంగీర్,పర్వతి దశరథ,ఉడుత అంజనేయులు,తోటకూర అశోక్, వడ్డె జమదగ్ని,కడారి కృష్ణ, కదిరె జంగయ్య, దయ్యాల మహేష్,వడి నాగరాజు,వడ్డే రమేష్,పాక వెంకటేష్, గొర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు యాదాద్రి జిల్లాలోసీఎం పర్యటన

*భువనగిరి ,జూన్ 4 ప్రభాతవార్త:*

సాగనీటి కడగండ్లను తుడిచి ఆలేరు నియోజకవర్గానికి నీళ్లు అందించే గంధమల్ల రిజర్వాయర్ కల నెరవేనుంది. 1.41 టీఎంసీలతో రిజర్వాయర్ ను నిర్మించనున్నారు. ఈరిజర్వాయర్ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేశా రూ.అదే రోజు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా రూ.1500 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. తొలిసారిగా ఆలేరు నియోజకవర్గం లో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.శంకుస్థాపన చేసే అభివృద్ధి పనుల వివరాలు.... గంధమల్ల రిజర్వాయర్ (1.41 టీఎంసీలు) రూ. 700 కోట్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూ ల్రూ.200కోట్లు,యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల కు రూ.180కోట్లు,యాదగిరిగుట్టలో వేద పాఠశాలకు రూ.25 కోట్లు,నియోజకవర్గంలోఆర్అండ్బీ రోడ్లకు రూ.50 కోట్లు,కొలనుపాక, కాల్వపల్లి హైలెవల్ బ్రిడ్జిలు రూ.14.50 కోట్లు,దాతర్ పల్లిలో వేర్ హౌజ్ గోదాములకు రూ.15 కోట్లు, ఆలేరులో మార్కెట్ యార్డు గోదాములకు15కోట్లు,సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ రోడ్లకు రూ.30 కోట్లు,యాదగిరిగుట్ట టెంపుల్ అభివృద్ధికి రూ.100కోట్లు, మోటకొండూరులో ఎంపీపీ, తహసీల్దార్,పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు రూ. 10 కోట్లు చొప్పున మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు.సీఎం తో పాటు కీలక మంత్రులు పర్యటనలో..తొలిసారిగా ఆలేరు నియోజకవర్గంలో పర్యటిస్తూ అనేక అభివృద్ధి పనులకు



శంకుస్థాపనలు ప్రారంభోత్సవములు చేయనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,దామోదరంరాజనర్సింహ, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ ప్రసాదరావు, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొననున్నారు.భారీ బహిరంగ సభ ఏర్పాటు పూర్తి;సీఎం పర్యటన అనంతరం భారీ స్థాయిలో బహిరంగ సభ నిర్వహించేందుకు తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ శివారులోని 12 ఎకరాల విస్తీర్ణంలో వేదికలువేసి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వర్షాకాలం కావడంతోఎలాంటి ఇబ్బంది లేకుండా మూడు రెయిన్ ప్రూఫ్ టెంట్లు వేసేపనులు శరవేగంగా జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు బహిరంగ సభ ఏర్పాట్లను దగ్గరండి పర్యవేక్షి స్తున్నారు ..సభికులు వీక్షి ంచేలా ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేస్తున్నారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు పోలీస్ అధికార యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్లుఎంహనుమంతరావు ,అదన పు జిల్లా కలెక్టర్లు జి. వీరారెడ్డి, ఏ .భాస్కర్ రావుల తో పాటు డిసిపి ఆకాంక్ష యాదవ్ సీఎం పర్యటనపై ప్రత్యేక దృష్టి సారించి కొనసాగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు




## వంశీ చందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*రామన్నపేట, జూన్ 4 ప్రభాతవార్త*



కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు వంశీచందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణానికి చెందిన రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ ఛైర్మెన్ ఎండి జమీరుద్దీన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్లు గాంధీభవన్లో కలుసుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వంశీచందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*రామన్నపేట, జూన్ 4 ప్రభాతవార్త*



రైతులు పండించే వరి ,పత్తి, చిరుధాన్యాలు గాను మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పేద ప్రజలకు మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియలు ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి సుభాష్ సెంటర్లో ఆ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ రైతులకు భరోసాను కల్పిస్తూ వారికి మద్దతు ధర ప్రకటించే నిర్ణయం రైతులకు చాలా మేలు చేకూరుతుందని, నష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ ,బట్టే రమేష్, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, బిజెపి సీనియర్ నాయకులు మద్దెలపూరి ఐలయ్య, గోపగోని అశోక్ మండల కార్యదర్శి బాత్క నరేష్ ,ఐలాపురం అశోక్ ,బొడ్డుపల్లి సైదులు ,బద్దుల మల్లేష్ ,మేడి పురుషోత్తం, ఏ నోతుల సురేష్ ,సంగిశెట్టి వెంకటేష్, బెజ్జంకి ఆంజనేయులు, మచ్చ మహేష్ ,నల్లబోతు మధు తదితరులు పాల్గొన్నారు

## బ్రిటిష్ సామ్రాజవాదాన్ని తరిమికొట్టడంలో మహిళా సమైక్య ముఖ్యపాత్ర

*సూర్యాపేట టౌన్, జూన్ 04, ప్రభాతవార్త:*

భారతదేశము నుండి బ్రిటిష్ సామ్రాజవాదాన్ని తరిమి కొట్టడం ప్రజల విముక్తి పోరాటంలో భారత జాతీయ మహిళా సమఖ్య 1954 జూన్ 4వ తేదీన కలకత్తా నగరంలో స్థాపించబడి నేటికీ 71 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఊస్తెల సృజన అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనం నందు భారత జాతీయ మహిళా సమాఖ్య 71 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ అరుణ అసపాలి, రేణు చక్రవర్తి, అజారా బేగం, విమల ఫరుఖి, గీతా ముఖర్జీ లాంటి మహిళా ఉద్యమ నేతల సారధ్యంలో మహిళా సమఖ్య నిర్మాణం చేయబడి మహిళల విముక్తి కొరకు సమానత్వం కొరకు సాధికారిత కొరకు నిరంతరం క్రియాశీల పోరాటాలని కొనసాగిస్తుందని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సనాతన భావాలకు నిరసనగా ఉద్యమించి అనేక విజయాలు సాధించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రజలకు నిరసన తెలియజేసే హక్కు ఉంటుందని కానీ ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పాలకులు నిరసన తెలియజేస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన మహిళా ఉద్యమకారులపై పెట్టిన కేసులు వెంటనే



విరమించుకోవాలని డిమాండ్ చేశారు పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేసినారు మిస్ వరల్డ్ 72 అందాల పోటీల్లో పాల్గొన్న సుందరీమణులపై జరిగిన అసభ్యకర విధానంపై న్యాయ విచారణ జరిపి దోషులను శిక్షి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షురాలు అనంతర మల్లేశ్వరి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోటమ్మ, దేవర మల్లేశ్వరి, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దేశ గాని హేమలత , పొదిలి వెంకటమ్మ దంతాల పద్మ రేఖ, నాయకురాలు రెమిడీయాల జయసుధ, హైమావతి స్వరూప అలివేలు అంజమ్మ చంద్రకళ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నటరాజన్ ను కలిసిన వనం హర్షిని చంద్రశేఖర్

*రామన్నపేట, జూన్ 4 ప్రభాతవార్త*

ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను బుధవారం మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ గాంధీభవన్లో కలుసుకొని పలు సమస్యలపై వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పార్టీలోని యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వాళ్లకు అవకాశాలు కల్పించాలని వారిని కోరారు. ఈ విషయంపై మీనాక్షి నటరాజన్ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు



## వెలిశాల గుండెపురిలో భూభారతి రెవెన్యూ సదస్సు

*తిరుమలగిరి జూన్ 4 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వెలిశాల మరియు గుండెపురి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు వెలిశాలలో తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మరియు గుండెపురిలో డిప్యూటీ తాసిల్దార్ జానీ మహమ్మద్ ఆధ్వర్యంలో రైతుల వద్ద నుండి వినతిపత్రం తీసుకొని ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవైనా సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గ్రామాల్లో సమస్యల పరిశీలన

మునుగోడు జూన్ 04 (ప్రభాత వార్త)

మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ పనులు, అభివృద్ధి పనులను మార్నింగ్ వాక్ చేస్తూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పరిశీలించారు. బుధవారం ఉదయం 6 గంటలకు మండలంలోని పులిపలుపుల గ్రామానికి చేరుకుని వీధులన్నీ కలియ తిరిగారు. అనంతరం ఇటీవల బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు నుండి పులిపలుపుల చెరువుకు నీరు అందించడానికి తన సొంత ఖర్చులతో కాలువ తవ్వించి నీటిని తరలించిన నేపథ్యంలో పులిపలుపుల పెద్ద చెరువులో ఎంత మేరకు నీరు చేరుకుంది చెరువు కట్ట పటిష్టంగా ఉందా లేదా అనే విషయాలతోపాటు చెరువు అలుగును గ్రామస్థులతో కలిసి పరిశీలన చేశారు. అలాగేపులిపలుపుల నుండి బీరెల్లిగూడం



గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించి రోడ్డుకు చుట్టు పక్కల ఉన్న రైతులతో మాట్లాడారు... రోడ్డులో ప్రమాదకర మూల మలుపులు లేకుండా స్ట్రైట్ గా ఉండేలా చూడాలని రోడ్డు కాంట్రాక్టర్ లను ఆదేశించారు. అంతేకాకుండా ఉకోండి గ్రామానికి చేరుకుని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ మురళి, మర్రి మత్స్యగిరి యువకుల కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, చందూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి, మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, గోపగోని పావయ్య, తీర్పారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట తండా అభివృద్ధి హీనతకు ప్రజా ప్రతినిధులా....అధికారులా

### తిలా పాపం తలా పిడికెడు పంచుకున్నది పాలకులా.......ప్రజలా.....

మర్రిగూడ,4జూన్.(ప్రభాతవార్త):

మర్రిగూడ మండల కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజపేటతండా గ్రామపంచాయతీ అభివృద్ధిహీనతకు కారకులు ప్రజా ప్రతినిధులా... అధికారులా అనే సందేహంతో రాజపేటతండా గిరిజనవాసులు కొట్టుమిట్టాడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన గ్రామపంచాయతీకి మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారు. ఇప్పటివరకు అద్దె భవనం లోనే కార్యాలయం ఉంది. గ్రామంలో స్మశాన వాటిక, త్రాగునీటి సమస్య, అంతర్గత రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ భవనాలు సైతం అద్దె భవనాల్లో ఉండటం విడ్డూరంగా ఉంది. గ్రామపంచాయతీ ఏర్పడినప్పటికీ గత ప్రభుత్వం నుండి పౌరసరఫరాల రేషన్ సంబంధిత కార్యక్రమాలు కూడా రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం వట్టిపల్లి లేదా మర్రిగూడకు రాజపేట గ్రామ లబ్ధిదారులు ప్రతినెలా పోవడం మరో విడ్డూరమైంది. అయినప్పటికీ అధికారులు గానీ, గత పాలకులుగానీ నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించడం అభివృద్ధికి ఆమడ దూరంలో " రాజపేట తండా"లో ఉన్న గిరిజనులు, ఇతరులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సహాయం తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.




వట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాజపేట తండా గత ప్రజా ప్రతినిధులు మొదలుకొని ఇప్పటివరకు ఆ గ్రామంలో ఇంచుమించు 70 ఎకరాల మేరకు వెంచర్లు ఏర్పడినప్పటికీ ప్రభుత్వ నియమని బంధనల ప్రకారం రియల్టర్ల నుండి గ్రామపంచాయతీ పదిశాతం భూమిని తీసుకోవాలి, అంటే ఆ గ్రామంలో కనీసం 6నుండి 7 ఎకరాల భూమిని గ్రామపంచాయతీ అధికారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం విధిగా ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం వెంచర్ చేసేందుకు అనుమతి ఇవ్వాలి. ఈ క్రమంలో రాజపేటతండా గ్రామ శివారులో వెంచర్ల వివరాలు అనసూయదేవి, సోలార్ వెంచర్, సబ్‌స్టేషన్ ఎదురుగా వెంచర్, శేషయ్య వెంచర్, భారత్ గార్డెన్ పక్కనవెంచర్, చర్చి పక్కన ,మాజీ సర్పంచ్ ఇంటిపక్కన, సొండయ్యవెంచర్, హెచ్‌పి బంకు పక్కన, దేరంగుల వెంకటయ్య సర్వేనెంబర్ 280వెంచర్, పద్మశాలి కాలనీ వెంచర్..ఇలా చెప్పుకుంటూపోతే 70 ఎకరాల మేరకు రియల్టర్లు వెంచర్ చేశారు. నాటినుండి వరుసగా సర్పంచులు వెంచర్ చేసిన వారికి అక్రమంగా లేఔట్లు అనుమతులు ఇచ్చి గ్రామపంచాయతీలకు చెందాల్సిన భూమిని కాజేశారా...లేదా గ్రామపంచాయతీలోనే నమోదు చేయబడిందా అన్న మీమాంసతో వివరాలు సేకరణలో సందిగ్ధంలో ఉన్నాయి

ఒకవేళ ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో ఉండాల్సిన అవసరం లేదని రాజపేటతండా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గ్రామపంచాయతీ పరిధిలో ఉండాల్సిన ఆరు నుండి ఏడు ఎకరాల మిగులు భూమి ఏమైనట్లు ....ప్రశ్నార్థకంగా మిగిలింది. సంబంధిత అధికారులు, గత ప్రజా ప్రతినిధుల పాలనలో ఇప్పటివరకు ఉన్న 280,505,303,278, 303,274,270సర్వే నెంబర్లలో అక్రమంగా వెంచర్ల వివరాలను చర్య తీసుకోవాలని గత 5సంవత్సరాల క్రితం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం రాజపేటతండా అభివృద్ధికి నిదర్శనమని చెప్పవచ్చును. ప్రభుత్వ భూములను, కుంటలను ఆక్రమించుకున్న నేపథ్యంలో వెంచర్లు లంచాలరూపంగా కొంతమంది ప్రజప్రతినిధులు, నాయకులు చేతివాటం సమర్పించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టి రాజపేటతండా అభివృద్ధికి దోహదపడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల విరాళం

మర్రిగూడ,4జూన్.(ప్రభాతవార్త):

మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి గ్రామ శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వరస్వామి బోనాల పండుగకు గౌడసంఘం ఆధ్వర్యంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహంలో కరపత్రం అందజేసి ఆహ్వానించారు. ఈ నెల 7,8,9 తేదీలలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా 9వ తేదీన బోనాలు కార్యక్రమం ఉంటుందని, కార్యక్రమానికి రావాల్సిందిగా కోరినట్లు తెలిపారు. అంతకు ముందు ఆలయ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి 4లక్షల 16 వేల రూపాయలు



అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బోనాల కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించేందుకు తప్పనిసరిగా హాజరవుతానని ఆయన నిర్వాహకులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే విరాళం అందజేయడం పట్ల ఆలయ నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు వల్లంల సంతోష్ యాదవ్ వనపర్తి వెంకటయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరుగు మురళి, టీఆర్ఎస్ మండల నాయకులు ఐతగోని అంజయ్యగౌడ్, కుక్కడపు రాఘవేందర్‌గౌడ్, చామకూర ముత్తుగౌడ్, వడ్డేపల్లి గణేష్ గౌడ్, కేశగోని మహేష్‌గౌడ్, మొగుతల వెంకటేష్‌గౌడ్, పాలకూర అయోధ్య, నల్ల రమేష్‌గౌడ్, బుసిరెడ్డి జయంత్‌రెడ్డి, ఆరోజు అనిల్ చారి, పందుల వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులలో భూ సమస్యలకు పరిష్కారం

కొండమల్లేపల్లి,4జూన్.(ప్రభాతవార్త):

భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ నరేందర్ సూచించారు. చింతకుంట్ల, ఫకీర్‌పురం గ్రామాలలో బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు ఉన్నవారు ఫారం నింపి రెవెన్యూ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. చింతకుంట్ల గ్రామంలో భూ భారతి సమస్యలపై 14 దరఖాస్తులు



వచ్చాయని అన్నారు. ఫకీర్‌పురం గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్ ఆధ్వర్యంలో భూసమస్యల దరఖాస్తులు 5 వచ్చాయని, మొత్తం 19 భూ సమస్యల దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. గురువారం గుమ్మడవెల్లి, ఏపూర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఉంటాయని అన్నారు. వారివెంట రెవెన్యూ అధికారులు, సెక్రటరీలు, ఉన్నారు.




## రెవెన్యూ సదస్సులో 196 దరఖాస్తులు స్వీకరణ

మర్రిగూడ,4జూన్.(ప్రభాతవార్త):

భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా బుధవారం మర్రిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో బాధితులనుండి 196 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండూరునుండి 83, యరుగండ్లపల్లినుండి 113 మొత్తం 196 దరఖాస్తులు పరిష్కారం కోసం స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

## యుటి ఎఫ్ ప్రచార జాత

నాంపల్లి,4జూన్.(ప్రభాతవార్త):



ఈ నెల 1నుండి 5వ తారీఖు వరకు "మన ఊరి పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించాలి" అనే ఉద్దేశంతో యుటిఎఫ్ ప్రచార జాతరను నిర్వహిస్తోంది. బుధవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి గ్రామస్తులను, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల గురించి అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లలందరినీ మీ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, కస్పరాజు వెంకన్న, కొండమీది కృష్ణవేణి, రాసమల్ల శ్రవణ్‌కుమార్, యాదయ్య, సైదులు, రవి, వేలాద్రి, చింతపల్లి బాధ్యులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

చింతపల్లి,4జూన్.(ప్రభాతవార్త):



ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శంషొద్దీన్ అన్నారు.

పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బుధవారం ఎంఈఓ అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్నభోజనం, స్కూల్ దుస్తులు, సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు అదేవిధంగా సరిపడా ఉపాధ్యాయులు బోధన, బోధనేతర సిబ్బంది, తదితర అనేక సమస్యలు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి జావిద్, సిహెచ్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జంగయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

చింతపల్లి,4జూన్.(ప్రభాతవార్త):



భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కొలుకులపల్లి జంగయ్య ఆశయసాధనకు కార్యకర్తలు కృషి చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు. బుధవారం జంగయ్య 9వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజల సంక్షేమంకోసం అనేక భూ పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. పేద ప్రజల పక్షాన సమస్యల పరిష్కారంకోసం నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతంకోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఎర్రజెండా నీడన 40 సంవత్సరాలపాటు అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ చేసే ఉద్యమాల్లో నేటి యువత మరుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల9వ తేదీన మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో జరిగే మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, కొలుపులపల్లి కొండల్, గుండ్లపల్లి రాములు, శంషొద్దీన్, జావీద్, అలీ, జలాల్, ప్రవీణ్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా యాదయ్య

*చిట్యాల రూరల్, జూన్ 04, (ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఉద్యోగ మిత్ర) సంఘం సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆసంఘం సభ్యుల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా రెడపాక యాదయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు రెడపాక యాదయ్య, పంచాయతీ కార్యదర్శిగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన మారుపాక అంజయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ మిత్ర సంఘం ప్రధానకార్యదర్శిగా గరిషె అంజయ్య, కోశాధికారిగా పంతంగి వెంకటేశం, సహాయ కార్యదర్శి దుబ్బ శివలింగం పాల్గొన్నారు.

## లింగయ్యను పరామర్శించిన దూదిమెట్ల

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 4** నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన బెల్లి లింగయ్య యాదవ్ ఒక ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద చికిత్స తీసు కుంటున్నారు. మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ బుధవారం ఆయనను పరామర్శించిన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో ఆరెకట్ల సాంబ శివరావు, జ్ఞానేశ్వర్ గిరి తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎలా త్రిపాఠి



**నల్గొండ. ప్రభాతవార్త .జూన్ .04** కాలుష్యం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 5 న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబర్ లోఆవిష్కరించారు. వివిధ రకాల కాలుష్యాల వల్ల ప్రతి నిత్యం సమాజం అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నదని, అందువల్ల అన్ని రకాల కాలుష్యాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వాయు, జల ,శబ్ద,భూమి , ప్లాస్టిక్ వంటి ఎన్నో హానికర కాలుష్యాలు సమాజంలో విచ్చలవిడిగా ఉన్నాయని , ఇవి పర్యావరణంతో పాటు, జీవ,జంతు జాలాల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని తెలిపారు.వీటి గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్లాస్టిక్ స్థానంలో పేపర్ ,గుడ్డ కు సంబంధించిన పరికరాలు వాడాలని, స్టీల్ బాటిళ్లు, టిఫిన్ బాక్సులు, క్లాత్ బ్యాగుల వంటివి ఉపయోగించాలని కోరారు. పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి, చెరువులోకి వదల వద్దని, నదులు చెరువులను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నదులే దేశానికి జీవనాడులని అన్నారు. అలాగే వాయుకాలుష్యం లేకుండా ,శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారం వేయడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి నల్గొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న ,సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గుండు శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, జూన్ 4, ప్రభాతవార్త*

కట్టంగూరు మండల కేంద్ర ఆవాస ప్రాంతమైన మీరు సాహెబ్ గూడెం నకు చెందిన మాజీ వార్డు సభ్యులు గుండు శేఖర్ గా జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూరు మాజీ



జెడ్పిటిసి మాద యాదగిరి శేఖర్ గౌడ్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శేఖర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నరసింహాగౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గంటె కంపు లింగయ్య, బుచ్చాల వెంకన్న గౌడ్, యర్కల శశిధర్ గౌడ్, ముశం ఉమేష్ , అంతటి రామకృష్ణ, ఎరుకల సైదులు, మేడి విజయ్ కుమార్, బండారు అరుణ్ కుమార్, మేడి విజయ్ కుమార్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభం అనిల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, జూన్ 4, ప్రభాతవార్త*



మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కుంభం అనిల్ రెడ్డి జన్మదినం సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనిల్ రెడ్డితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కట్టంగూర్ మండలం కేంద్రంలో మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి కుంభం అనిల్ రెడ్డితో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పందెనపల్లి మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోగుల చంద్రయ్యగౌడ్, ఐతగోని సైదులుగౌడ్, గద్దపాటి వీరేందర్, స్వామి, గద్దపాటి పల్లి, గద్దపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సంతాపం తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 4*

ఇటీవలి మృతి చెందిన నార్కట్పల్లి పట్టణానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు ఎన్నమల్ల శ్రీను అకాల మరణం పట్ల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.బుధవారం ఆయన కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆయన వెంట మేడబోయిన రాంబాబు కొమ్మన బోయిన రాజు దాసరి నరేందర్ మంద గోపాలు లింగాల యాదయ్య యనమల కిరణ్, లింగాల దేవేందర్ ముక్కెర మహేష్ తెలుసూరి నరసింహ దూదిమెట్ల వెంకటేశ్వర్లు మాదాసు నరసింహ ముంత నరసింహ పెరుమాండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు .






## గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 4*




గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కావాల్సిన వసతులు, వంటి సమస్యల పరిష్కారానికే అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి,మండల తహశీల్దార్ ఎల్.వెంకటేశ్వర్ రావు అన్నారు.బుధవారం మండలంలోని చౌడంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం ఆరు దరఖాస్తులు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్ .వెంకటేశ్వర్ రావ్,కె.వి తరుణ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ , బి. శ్రీనివాస్ మండల సర్వేయర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా మండలంలోని నక్కలపల్లి గ్రామం లో రెవెన్యూ సదస్సులో మొత్తం 32 దరఖాస్తులు వచ్చాయని సదస్సును నిర్వహించిన వై అశోక్ రెడ్డి ఆర్డీవో తెలిపారు.కార్యక్రమంలో ఆర్ రామకృష్ణ, నాయబ్ తహసిల్దార్ ,ఏ భవాని, అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ , జె వెంకటయ్య జూనియర్ సహాయకులు మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## గర్భగుడిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 4*



గౌడ సంఘం నాయకుల కులదైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి సూరమాంబల ఆలయ నిర్మాణ పనులలో భాగంగా గర్భగుడి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో బుధవారం స్వామి అమ్మవార్లకు గౌడ సంఘం నాయకులు పెద్దలు గ్రామ పుర ప్రముఖులు పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో పుల్లెంల అచ్చాల్ గౌడ్ ,నరసింహ గౌడ్, కొప్పు శ్రవణ్ గౌడ్, పుల్లెంల లింగయ్య గౌడ్, జేరిపోతుల భరత్ గౌడ్ ,ఖమ్మంపాటి రాములు గౌడ్ ,పుల్లెంల శ్రీను గౌడ్ ,రామలింగం గౌడ్, పుల్లెంల ముత్తయ్య గౌడ్, కొప్పు ప్రవీణ్ గౌడ్ ,యానాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలు తగ్గించడాన్ని వైద్య ఆరోగ్య , మహిళా శిశు సంక్షేమ, అనుబంధ శాఖలు సవాల్ గా తీసుకోవాలి





### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త.** జూన్ 4బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ డివిజన్లలో సంభవించిన శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ విషయంలో అన్ని శాఖలు,వారి ప్రతినిధులు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. శిశు మరణాలను తగ్గించేందుకు ఆస్కారమున్న ప్రతి కేసు విషయంలో మొదటి నుండి కృషి చేయాలని, ఒక శిశువుని కాపాడడం వల్ల ఒకరి జీవితాన్ని రక్షించిన వారమవుతామని అన్నారు. ఈ బాధ్యతను ఒక ఉద్యోగిగా కాకుండా, ఒక మనిషిగా ఇతరుల ప్రాణాలు రక్షించే అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావించి పని చేయాలని చెప్పారు . మరణాలను తగ్గించేందుకు మహిళ గర్భం దాల్చినప్పటి నుండి శిశువు పుట్టిన తర్వాత ఒక సంవత్సరం వరకు నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ, పర్యవేక్షిస్తూ తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు.మొదటి కానుపుకే కాకుండా రెండు, మూడు ఎన్ని కాన్పులైనా సరే తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .జిల్లాలో శిశు మరణాలు సంభవించ కుండా ఉండేందుకు గాను జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ, న ప ా కా ా ా ల ు అందిస్తామని, ప్రత్యేకించి శిశు మరణాలు తగ్గించడంలో వైద్యాధికారులు, ఆశ అంగన్వాడీ ల బాధ్యత ఎక్కువగా ఉంటుందని, సాధ్యమైనంత వరకు శిశు మరణాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎక్కడైనా కుటుంబ సమస్యలు ఉన్నట్లయితే ఈ కేసులను సిసిఎంబి, టిఫ్ఫా పరీక్షలకు పంపించాలని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా మానసిక వైకల్యం కలిగిన , విభిన్న సామర్థ్యాలు కలిగిన పిల్లలకు అందించే సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో సుమారు 700 మంది పిల్లలు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారని, జన్యుపరమైన లోపాల వల్ల కొంతమంది మానసిక వికలాంగులుగా జన్మిస్తే, మరికొందరు పుట్టిన తర్వాత వైకల్యం , మానసిక వైకల్యం, ఇతర వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన భవిత కేంద్రాల ద్వారా వారి మానసిక వైకల్యానికి చికిత్స అందించడంతో పాటు, వారిని అందరిలా తీర్చిదిద్దడంలో భాగంగా భవిత కేంద్రాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, జిల్లాలో ప్రతి మండలానికి ఒక భవిత కేంద్రాన్ని నిర్మిస్తున్నా మని, మానసిక వికలాంగుల వికలాంగతను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన మోలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, వారి ప్రత్యేక అవసరాలు దృష్టిలో పెట్టుకుని మోలిక సదుపాయాలను కల్పిస్తున్నా మని తెలిపారు. గర్భధారణ సమయంలోనే కొన్ని లోపాలు ఉంటున్నాయని, మానసిక వైకల్యంతో పుట్టిన వారి మానసిక వికాసానికి చికిత్స చేయడం ఒక ఎత్తయితే, అసలు వారు ఇలాంటి మానసిక వైకల్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత వైద్య ,శిశు సంక్షేమ శాఖల పై ఉందని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి దశ నుండి విద్యార్థినులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. జూన్ 12 నుండి జిల్లా వ్యాప్తంగా ఒక షెడ్యూల్ ను స్పందించి ఈ షెడ్యూల్ ప్రకారం ఆశ ,అంగన్వాడీ, సైన్సు టీచర్లు పాఠశాలల్లోని విద్యార్తినిలకు అవగాహన కల్పించాలని చెప్పారు . శుక్రవారం లోగా జాబితా తయారు చేసి సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆమె ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్గొండ, మిర్యాలగూడ డివిజన్ల లో సంభవించిన శిశు మరణాలపై కేసుల వారీగా సమీక్ష నిర్వ హించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఏరియా ఆస్పత్రిల కోఆర్డినేటర్ డాక్టర్ మాత్రు నాయక్ ,డీఈఓ ,డిప్యూటీ డి ఎం హెచ్ వో లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు: కలెక్టర్ ఇలా త్రిపాఠి

**పెద్దవూర జూన్ 4 ప్రభాత వార్త**

అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు .భూ భారతి చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సదస్సులో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్ లు, సక్సేషన్స్ విస్తీర్ణంలో తప్పొప్పుల సవరణ,భాగ పంపిణీ ,తదితర అన్ని రకాల సమస్యలు పరిష్కరించు కోవచ్చని, అందుకే ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే విషయాలను రెవిన్యూ అధికారులు ప్రత్యేకించి తహసీల్దార్ ముందుగానే ఆయా గ్రామాలలో టాం, టాం వేయించి ప్రజలందరికీ తెలియ జేయాల్సిందిగా కోరారు . రెవెన్యూ సదస్సుల నిర్వహణ లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం వెలమ గూడ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా, వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం, న వ ా ధ ా నా ల న ు తెలియజేశారు. సుమారు 70 వరకు దరఖాస్తులు సమర్పించగా, వీటిలో సాదా బైనామాలు,



పెండింగ్ మ్యుటేషన్లు , సక్సేషన్ల కరెక్షన్ ,భాగ పంపిణీ, శివాయ్ జమేదార్, పట్టా పాస్ బుక్ లో తప్పుల సవరణకు సంబంధించి ఎక్కువగా వచ్చాయి .సదస్సుకు వచ్చిన రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ పాసుబుక్ లలో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చుని ,చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని తెలిపారు. లావుణి పట్టా భూములు పట్టా చేయడం కుదరదని, అదేవిధంగా ప్రభుత్వ భూములు కొన్న వారికి రెగ్యులరైజేషన్ చేయడం జరగదని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వాటిని మాత్రమే రెవెన్యూ సదస్సులలో పరిష్క రించడం జరుగుతుందని తెలిపారు. ఇనాం భూముల ఓ ఆర్సి, డాక్యుమెంట్లు లేని భూములు తదితర భూముల గురించి తెలిపారు. రైతులు తప్పనిసరిగా వారి భూమికి సంబంధించిన కాగితాలను కలిగి ఉంటే సులభంగా పట్టా అవుతుందని ,పట్టాలు పొందడం వల్ల రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే లాభాలన్నింటినీ పొందవచ్చని, ప్రత్యేకించి రైతు బంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు వంటివి తీసుకోవచ్చని తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించు కోవాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ ,పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు ,ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,హాబీబ్ అలీ, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు .

# డిండి ఐ.టి.ఐలో ఖాళీ సీట్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి, జూన్ 4, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఐ.టి.ఐ డిండి / ఎటిసి లో కోప, డ్రాట్స్ మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ (ఇంగ్లీష్), వెల్డర్ మరియు కొత్త అడ్వాన్స్ కోర్సులు అనగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్డ్ దివిది మెసినింగ్ టెక్నిసియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన అడ్మిషన్ కొరకు జూన్ 21 వరకు దరఖాస్తు చేసుకోవలసిం దిగా కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధా కృష్ణ తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఎస్ఎస్సి మెమో, 4 నుండి 10 తరగతి వరకు బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈమెయిల్ ఐ.డి., ఫోన్ నెంబర్, మరియు ఫోటోతో ఇంటర్నెట్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు.

## నల్లగొండ వార్త

# వ్యాధులతో బాధపడేవారికి చికిత్స ద్వారా సహాయం చేసేందుకు ముందుకు రావాలి

### ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను కోరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రభాతవార్త .జూన్ం 4** బుధవారం ఈసీఐఎల్ కి చెందిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు, హెచ్ ఆర్ మేనేజర్ దుర్గా ప్రసాద్ లు జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో కలిసి సామాజిక బాధ్యత కింద దివ్యాంగు లకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిళ్ళు, కృత్రిమ అవయ వాలు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్ల వంటివి తాము పంపిణీ చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 100 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు . దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో సుమారు 52 వేల మంది విభిన్న సామర్థ్యాలు (దివ్యాంగులు) కలిగిన వారు ఉన్నారని, ఇందులో గతంలో ఫ్లోరైడ్ వ్యాధికి గురైన వారితో పాటు, మానసిక వికలత్వం కలిగిన వారు , నరాల బలహీనత ఉన్న వారు,700 మంది చిన్నారులు మానసిక వికలత్వంతో బాధపడుతున్న వారు అలాగే కదలలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైన వారున్నారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ల తో పాటు, సీటీ స్కాన్, ఎంఆర్ స్కానింగ్ యంత్రాలు, అవసరమైన ఐ ఈ సి మెటీరియల్, అలాగేచికిత్సకు సంబంధించిన సహాయాన్ని చేయాలని కోరారు .దేవరకొండ, మిర్యాలగూడ లలో మారుమూల గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని , ఇక్కడి ప్రజలువైద్యానికై అటవీ ప్రాంతం నుండి దేవరకొండ ,మిర్యాలగూడ, నల్గొండ లకు రావాల్సిన వస్తున్నదని,లంబాడ ,చెంచు గూడెంలలో సహాయం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎంతోమంది యుక్తవయసు బాలికలు జిల్లాలో రక్తహీనతతో బాధ పడుతున్నారని, రక్తహీనతను తగ్గించేందుకు వారిని చైతన్యవంతులను చేసే విషయంలో ఐ ఈ సి సామాగ్రిని అందిస్తే బాగుంటుందని చెప్పారు. ఇందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు స్పందిస్తూ దివ్యాంగుల అవసరాలపై ప్రత్యేకంగా ప్రతిపాదనలు రూపొందించి తమకు సమర్పించాలని ,గతంలో ఇతర జిల్లాలలో రక్తహీనతను తగ్గించేందుకు తాము కృషి చేశామని, బేస్ లైన్ సర్వే చేసిన తర్వాత రిపోర్ట్ ను సమర్పిసా_మని తెలిపారు .ఈ సమావేశంలో సిడిపిఓ హరిత, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ప్రోగ్రాం అధికారి నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు

# మండల బిజెపి శాఖ ఏకగ్రీవ ఎన్నిక



**.చింతపల్లి, జూన్ 4 ప్రభాత వార్త:** మండల బిజెపి శాఖ ఎన్నికల కమిటీని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ తో కలిసి బుధవారం ప్రకటించారు. మండల బిజెపి ఉపాధ్యక్షులుగా గొట్టి పర్వతాలు, కేతావత్ సతీష్ నాయక్, క్రాంతి రెడ్డి, కొడిదాల శీను, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులుగా మాదారం శ్రీరాములు,గుర్రం ధనలక్ష్మి ్మ, ముడిగ పార్వతమ్మ, నిమ్మ నరసింహ, కోశాధికారిగా పున్న లావణ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కమిటీతో పాటు 30 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారన్నారు. మండల కమిటీ లో ఉన్న సభ్యులంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

# సీఎం సభ స్థలిని పరిశీలించిన రాచకొండ సిపి





**తుర్కపల్లి ,జూన్ 4 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో జూన్ ఆరవ తేదీన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలిని బుధవారం రాచకొండ సి పి సుధీర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా షెడ్ల నిర్మాణము, హెలిప్యాడ్ నిర్మాణము ,పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బందోబస్తుకు 1500 మంది పోలీసులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు .సభను ప్రశాంతంగా నిర్వహించుకుంటకు పోలీస్ తరఫున అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి అక్షన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, పోలీసు అధికారులు రాహుల్ రెడ్డి ,చేబ్రోయి లక్ష్మీ నారాయణ, మల్లారెడ్డి ,ప్రభాకర్ రెడ్డి, వినోద్ కుమార్ ,ఏసీబీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్ గౌడ్, ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ, ఎస్సై తక్యుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, పోలీసులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలిని జిల్లా అధికారులు పరిశీలించారు. వారిలో జెడ్పి సీఈవో శోభారాణి, డిపిఒ సునంద, ఇరిగేషన్ శాఖ అధికారులు, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నారు

# భూ సమస్యలకు భూ భారతితో సత్వరమే పరిష్కరిస్తాం: ఆర్డీవో

**చింతపల్లి,4జూన్.ప్రభాతవార్త:**



భూ భారతి ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలను గ్రామాల్లోనే సదస్సులు నిర్వహించి సులువుగా పరిష్కరించవచ్చని దేవరకొండ ఆర్డీవో రమణరెడ్డి తెలిపారు.బుధవారం కొక్కిరాల గౌరారంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో దశలవారిగా ఈ నెల 18వతారీఖు వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. పాస్‌బుక్‌లో సర్వే నెంబర్ తప్పుగా నమోదైనా, పాస్‌బుక్ ప్రకారం ఉండవలసినదానికన్నా ఎక్కువ,తక్కువ భూమి ఉన్నా,గతంలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ అయ్యి ఆన్‌లైన్‌లో వివరాలు కనిపించకుండాఉన్న టెక్నికల్ సమస్యలు,పూర్వికుల భూమి సాగుచేస్తూ వారసులకు పౌతి అవకుండా అడ్డుగా ఉన్న టెక్నికల్ సమస్యలు భూ భారతిలో పరిష్కరించవచ్చని అన్నారు.పట్టాదారు పాస్‌పుస్తకంలో భూ యజమానిపేరు, సంబంధీకుల పేర్లు,కులం తప్పుగా నమోదైనా సరిచేయవచ్చన్నారు.సాదా కాగితాలపై రాసుకొని కొనుగోలు చేసిన భూములకు సంబందించి 2020 అక్టోబర్,డిసెంబర్ నాటికి క్రమబద్ధీకరణకు ధరఖాస్తులు చేసుకున్న,చేసుకోవాల్సి ఉన్నవారి భూ సమస్యలు,ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ పట్టాలేనివారి సమస్యలు పరిష్కారం చేయడానికి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.రైతులు తమ సమస్యలను భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని ధరఖాస్తు చేసుకున్నవారి ధరఖాస్తులను కార్యాలయంలో ఆన్‌లైన్ చేసి ఆగష్టు 15లోపు పరిష్కరించనున్నామని చెప్పారు.గతంలో ఉన్న ధరణిలో కొన్ని సమస్యలు పరిష్కరించడానికి ఆర్డీవోలకు కూడా అవకాశం లేదని,భూ భారతిద్వారా తప్పులను సరిచేసే అధికారం ఆర్డీవోలకు కల్పించారని వివరించారు.బుధవారం రెవెన్యూ సదస్సులో భాగంగా కొక్కిరాల గౌరారం 32 ధరఖాస్తులు,పికె మల్లేపల్లి గ్రామంలో 2 ధరఖాస్తులు అందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ,డిప్యూటీ తహసీల్దార్ అర్షద్,ఆర్ఐలు సునీత,రామారావు,రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

**మేళ్లచెరువు జూన్ 4 ప్రభాతవార్త**



మండలంలోని రేవూరు గ్రామంలో బుధవారం జరిగిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో పాల్గొన్న జిల్లా ఆదనపు కలెక్టర్ రాంబాబు రేషన్ దుకాణములను తనిఖీ చేశారు. సన్నబియ య్యం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. రేషన్ కార్డులందరు సన్న బియ్యం తినాలని కోరారు. ఈ కార కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి,లూనావత్ శ్రీధర్‌నాయక్, మహ్మద్ మోషన్‌బాబా, హసావత్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి లయన్స్ క్లబ్ చేయుత

**నేరేడుచర్ల, జూన్4, ప్రభాతవార్త:**

నేరేడుచర్లలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన స్థానిక రాఘవేంద్రకాలనీ చెందిన వెంకటాచారి కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం 5500 రూపాయల ఆర్థికసహాయాన్ని అందజేశారు,ఈ సందర్భంగాజోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడూ తోడుగ ఉంటూ భరోసాకల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిలకర రామస్వామి.గుండ్రెడ్డి సైదిరెడ్డి. కోశాధికారి షేక్ యూసుఫ్.చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి. చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.

**.ఆలేరు జూన్ 4 ప్రభాతవార్త**

రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. బుధవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భూ సమస్యలను పరిష్కరించే అందుకే భూభారతి చట్టం అమలు చేస్తున్నామని గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూభారతి సదస్సులో గ్రామస్తులు 10 దరఖాస్తులను స్వీకరించామని, గురువారం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో రెవెన్యూ సదస్సు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డూప్యూటీ తహసీల్దార్ ప్రదీప్,ఆర్ ఐ పూర్ణ చందర్, భద్రయ్య,కార్తీక్, వెంకటేష్, గ్రామస్తులు కోరుటూరి బిక్షపతి, వెంకటేష్, పెరపు స్వామి, కర్రే అజయ్, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా హరీష్ గౌడ్ నియామకం

**హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త :**



పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కొండా హరీష్ గౌడ్ ను నియ మిస్తూ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురా లు చల్లా శ్రీలత రెడ్డి బుధవారం నియా మక పత్ర ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుం దని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొండ హరీష్ గౌడ్ మాట్లాడు తూ హుజూర్ నగర్ పట్టణం లో బిజెపి పార్టీ బలోపే తానికి కృషి చేయ డంతో పాటు జిల్లా రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పార్టీ ఆదేశాలు అమలు చేయడానికి పట్టణ నాయకులతో కలిసి కృషి చేస్తానని తన ఎన్నిక కు సహకరించిన మండల జిల్లా నాయకులకు, పార్టీ జిల్లా అధ్య క్షురాలు చల్లా శ్రీలత రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పాముకు కాటుకు గురైన చిన్నారి

**హుజూర్‌నగర్ రూరల్,జూన్04,ప్రభాతవార్త:**





ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న మూడేళ్ళ చిన్నారని పాముకాటు వేసిన ఘటన హుజూర్ నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో జరిగింది. చిన్నారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మహుబూబాబాద్ జిల్లా కొరివి మండలం రాజోలు గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్ శివమణి దంపతుల కూతురు మోక్ష (3) తో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చింది.బుధవారం ఉదయం ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా విషసర్పం కాటువేసింది. బాధతో చిన్నారి విలపిస్తుంటే గమనించిన తాత ఆనంగి సోమరాజు పామును చంపారు.చిన్నారిని హుజూర్‌నగర్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి లో వైద్యులు చికిత్స అందించటంతో చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**రాజపేట, జూన్ 4 ప్రభాతవార్త**

భూభారతి రెవెన్యూ సదస్సులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని రాజపేట తహసీల్దార్ ఇంద్రాకర్ అనిత కోరారు. బుధవారం సోమవారం, బసంతాపురం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. భూమి ఏరియా, సర్వే నెంబర్ మిస్సింగ్, సక్సేషన్, డిఎస్ పెండింగ్,పెండింగ్ మోటివేషన్, సర్వే లాంటి అంశాలపై రైతులు ఫిర్యాదులు చేశారు. లక్ష్మక్కపల్లి గ్రామంలో 24, కాల్వపల్లిలో 10, బసంతాపురంలో 30, సోమవారం గ్రామంలో 24 రైతుల నుండి దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలలో ఎన్ రోల్ మెంట్‌కు ప్రచార జాత

**రాజపేట జూన్ 4 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు కొరకు యుటిఎఫ్ ప్రచార జాత బుధవారం రఘునాథపురం గ్రామంలో నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పనకు కృషి జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం,ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు.ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో నిపుణులైన ఉపాధ్యాయులతో పిల్లల మానసిక ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాల రూపుదిద్దుకుంటున్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలని చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘంనప్రతినిధులు ఏ. వెంకటాచారి, జె. కరుణాకర్, జి. సిద్ధులు , దర్శనం వెంకన్న, డి. రవి, టి.ఉప్పలయ్య, డి నరేష్, పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

రాజపేట, జూన్ 4 ప్రభాతవార్త

రాజపేట గ్రామపంచాయతీకి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి, పట్టించుకోని ప్రత్యేక అధికారితో ప్రజల సమస్యలు, గ్రామ సమస్యలు పేరుకుపోయాయని టిఆర్ఎస్ ఎస్సి సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్ అన్నారు. చెత్తను తరలించే ట్రాక్టర్ కు డీజిల్ కొరత ఏర్పడిందని, పారిశుద్ధ్య లోపం, పర్యవేక్షణ కరువై ప్రజలు, ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శిని నియమిస్తూ ప్రత్యేక అధికారి శ్రద్ధ చూపే విధంగా జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరారు.

## విత్తన దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ

**మోటకొండూర్ జూన్ 4 ప్రభాతవార్త**



మండలంలోని కాటపల్లి, ముత్తిరెడ్డిగూడెం, గ్రామాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుల, మందుల దుకాణాల్లో బుధవారం జిల్లా అంతర్గత విత్తన తనిఖీ బృందం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఏ డి ఏ పద్మావతి, ఏవో రమాదేవి తో కలిసి విత్తనాల దుకాణాల్లో నాణ్యత ప్రమాణాలు, స్టాక్ రిజిస్టర్, బిల్స్ బుక్కులను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ దుకాణాల నిర్వాహకులు ఎవరైనా నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, స్టాక్ బోర్డులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు రైతులు కూడా నాసిరకం విత్తనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎవరికైనా అనుమానం వస్తే వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏవో పూజ, మోత్కూరు ఏవో కీర్తి, ఏ ఎస్ ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణ, విత్తన దుకాణదారులు రైతులు పాల్గొన్నారు

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**ఆలేరు జూన్ 4 ప్రభాతవార్త**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని టి ఎస్ యు టిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ముక్కర్ల యాదయ్య, మెతుకు సైదులులు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో టి ఎస్ యు టిఎఫ్ అధ్యర్యంలో ప్రభుత్వం పాఠశాలలో పిల్లల నమోదు కొరకు ప్రచార జాతర నిర్వహించారు. ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందనీ మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నారని.తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె కరుణాకర్, సభ్యులు జి సిద్ధులు , మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండి సయ్యద్, కోశాధికారి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ ,మోటకొండూర్ ఎండి అఖిల్ ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు




# భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

**-నాయబ్ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్**

*మిర్యాలగూడ, మే 4 ప్రభాతవార్త*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతనంగాప్రవేశపెట్టిన భూ భారతి(ఆర్ఓఆర్-25) చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారమవుతాయని నాయబ్ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్(ఎన్నికలు) అన్నారు. రెవిన్యూ సదస్సులో భాగంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలోని రైతువేదికలో రెవిన్యూ సదస్సును మిర్యాలగూడ ఆర్‌డి ఒఆగూర్ రామకృష్ణతో కలిసినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కలిగియున్న ప్రతి ఒక్క రైతు గ్రామాల్లో నిర్వహించే భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటుతో పాటు దరఖాస్తుల జారీ, దరఖాస్తులను స్వీకరించడం,



రైతుల సందేహాలనునివృత్తి చేస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాసవి, సర్వేయర్ ఖాదీర్, జూనియర్ అసిస్టెంట్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనే ఎర్రజెండా లక్ష్యం

*మిర్యాలగూడ. మే 4 ప్రభాతవార్త:*

అసమానతలు లేని సమసమాజ స్థాపన, ఆర్థిక సమానత్వం జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన సిపిఐ పదవ మహాసభలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారుల,దో పిడి దారుల వల్ల ఆర్థిక అసమానతలు పెరిగి ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్ళు మరింత పేదవాళ్లుగా మారి పేదరికం పెరిగిపోతుందన్నారు. ఇలాంటి వ్యవస్థలను రూపుమాపాలంటే కమ్యూనిస్టు పార్టీల పోరాటం ద్వారానే సాధ్యమన్నారు. పేదల పక్షాన నిలబడి విప్లవ పోరాటాలు జరిపి న చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని ప్రజా పోరాటాల ధోరణి ప్రజా సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేసేందుకు ప్రజలను చైతన్యపర్చాలన్నారు. పార్టీజిల్లా సహాయ కార్యదర్శి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పెండింగ్ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. ప్రజా పోరాటాల ద్వారానే స్థానిక సమస్యలను పరిష్కరించి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఇంతకుముందు ప ల్లా దేవేందర్ రెడ్డి



పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు. మండలాల పార్టీ కార్యదర్శులు ఎండి సయ్యద్, లింగానాయక్, జిల్లా యాదయ్య, నాయకులు కనకయ్య, రాజేశ్వరి, రామలింగం, యాదగిరి,పద్మ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న, మట్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**

*మిర్యాలగూడ, మే 4 ప్రభాతవార్త*



ఈనెల 12 నుండి 17 వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించేందుకు అమ్మమా ట-అంగన్‌వాడీ బాటకార్యక్రమాన్ని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి లో నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్.మమత తెలిపారు. బుధవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ 3ఏళ్ల పైన పిల్లలను ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌తరగతిలో చేర్పి చేందుకు అంగన్‌వాడి బాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12న స్వయం సహాయక సంఘాలు,పాఠశాలల ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతి నిధులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులతో ర్యాలీ నిర్వహి స్తున్నట్లుతెలిపారు. 13న రెండున్నర ఏళ్ల పిల్లలను గుర్తించి చేర్పించేందుకు తల్లిదండ్రులను కలిసి ఒప్పించడం, ప్రీస్కూల్ఎడ్యుకేషన్ పూర్తి చేసుకున్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. 14న మొక్కలు నాటడం, వంటగది శుభ్రపర్చడం, 16న అక్షరాభ్యాసం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రీస్కూల్ ఎడ్యుకేషనల్ టైమ్ టేబుల్‌పిల్లలకు ప్రాముఖ్యత తెలియజేయడం జరుగుతుందన్నారు.

## కవిత ఆరోపణలు అవాస్తవం. మండల పార్టీ అధ్యక్షులు వెంకన్న యాదవ్

*మిర్యాలగూడ. మే 4 ప్రభాతవార్త*




టీడీపీ అధినేత చంద్రబాబు పై కవిత ఆరోపణలు అవాస్తవం అని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై కల్వకుంట్ల కవిత, హరీష్ రావు తదితర టిఆర్ఎస్ నాయకులు నెలకు ఒకసారి చంద్రబాబు నాయుడు పై తన అక్కసు వెళ్లగకుమన్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో రోజా ఇంటి దగ్గర చాపల పులుసు రొయ్యలు తిని రాయలసీమని రతనాలసీమగా మారుస్తానన్నారు. గోదావరి నీటిని రాయలసీమకు తీసుకుపోతుంటే మాట్లాడని తండ్రి కొడుకు బిడ్డ అల్లుడు ఇప్పుడు తెలంగాణ ప్రజలను మభ్యపెడు తున్నారని ఆరోపించారు.

## సిపిఐ మండల పార్టీ సమావేశం ఏర్పాటు

*మాడుగులపల్లి, జూన్ 04(ప్రభాత వార్త*



మండల కేంద్రం లో, సిపిఐ మ ండల కమిటీ సమావేశం లో, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ సమాజ స్థాపన కొరకు,ఎర్రజెండా ముందుండి పోరాడుతుందని,అసమానతలు లేని సమసమాజ స్థాపన, ఆర్థిక సమానత్వం జరిగే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని మాట్లాడారు. పెట్టుబడిదారుల,దోపిడి దారుల వల్ల, ఆర్థిక అసమానతలు పెరిగి, ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్ళు మరింత పేదవాళ్లుగా మారి పేదరికం పెరిగిపోతుందన్నారు. ఇలాంటి వ్యవస్థలను రూపుమాపాలంటే కమ్యూనిస్టు పార్టీల పోరాటం ద్వారానే సాధ్యమన్నారు. పేదల పక్షాన నిలబడి విప్లవ పోరాటాలు జరిపి న చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని ప్రజా పోరాటాల ధోరణి ప్రజా సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేసేందుకు ప్రజలను చైతన్యపర్చాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుల్లెంల అబ్రహం, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి, నల్లగొండ టౌన్ కార్యదర్శి కే ఎస్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు రఘుమా చారి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, పుష్పలత, శిరీష తదితరులున్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని వినతి

*మిర్యాలగూడ, మే 4 ప్రభాతవార్త*



విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడుదీరావత్ శ్రీనునాయక్ అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా 25శాతంవిద్యాహక్కు చట్టం 2009 ప్రకారం కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ ప్రభుత్వం నుండి అనుమతి పొంది ప్రజల వనరులను ఉపయోగించుకొని కోట్లాది రూపాయలు దోచుకు ంటున్నారు.జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో అమలు జరుగుతుందని, మన రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, తరుణ్, లక్ష్మణ్, రమేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## నేడేపర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ విజయవంతం చేయండి

*సూర్యాపేట టౌన్, జూన్ 04, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని నేడే పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ కార్యదర్శి తోట కిరణ్ పిఆర్‌ఓ గండూరి కృపాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ తిరస్కరించడం, పర్యావరణాన్ని పరిరక్షి ంచడం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కొరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు ఉదయం 7 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నందున విద్యార్థులు, పట్టణ ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



## నిల్చున్న లారీని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు ఇద్దరు దుర్మరణం

*చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో బొర్రోళ్లగూడెం స్టేజి వద్ద మంగళవారం రాత్రి నిల్చున్న లారీని వెనుకనుంచి విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు ఢీకున్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఎస్ఐ యాదవరెడ్డి తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కందుకూరు నుంచి శివంజలి ట్రావెల్స్‌కు చెందిన బస్సు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులను ఎక్కించుకుని వస్తుంది. బొర్రోళ్లగూడెం స్టేజి వద్దకు మంగళవారం రాత్రి రాగానే ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న లారీ ఒక్క సారిగి రోడ్డుపై నిల్చుంది. ఇది గమనించని ట్రావెల్స్ బస్సు డ్రైవర్ లారీని వెనుకనుంచి ఢీ కొట్టారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రకాశం జిల్లా పరుచూరి వారి పాలెంకు చెందిన దండెబోయిన గోవిందమ్మ(47) బస్సు డ్రైవర్ మేడపాలి కొండలరావు(41)లకు ఛాతిలో బలమైన గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. మరో 10 మంది ప్రయాణికులకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు దండెబోయిన మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# భూ సమస్య లు పరిష్కరించాటానికే రెవెన్యూ సదస్సులు

**జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

**హుజూర్‌నగర్ టౌన్, జూన్4, ప్రభాతవార్త:**

రైతుల భూ సమస్యలను పరిష్కరించటానికే భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాం బాబు అన్నారు.బుధవారం హుజూర్‌నగర్ టౌన్ హాల్ లో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సద స్సులో పాల్గొని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్ర జల,రైతుల సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అ న్ని గ్రామాల్లో రెవెన్యూసదస్సులను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ఈ సదస్సుల ద్వారా రైతులు తమ పేర్లు తప్పుగా నమోదు కావడం, సర్వే నెంబర్ల సమస్య, ఇంకొకరి పేరు మీద భూమి ఉండడంతో పాటు ఇతర సమస్యలు ఏమైనా ఉంటే ఆ సమస్యలపరిష్కారం కోసం తమ సమ స్యను ధరఖాస్తు రూపంలో తాహాసిల్దార్ కార్యా



యాల్లో సమర్పించాలని సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి లో విచారణచేసి భూస మస్య పరిష్కరించటం జరుగు తుందని తెలిపా రు.తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అమల్లో కి తీసుకొని రాగా మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములో ని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేయగా రెండో దశలో మే 5 నుంచి ప్రతి జిల్లా లో ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా సూర్యాపేట జిల్లాలో గరిడే పల్లి మండలం లోని 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దగఖాస్తులని స్వీకరించామని తెలిపా రు. ఈ సదస్సులో వివిధ ఆక్షేపణల తో వచ్చిన ధరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుం దని తెలిపారు. తాసిల్దార్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిధిలో భూసమస్యల ప రిష్కారానికి 221 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వచ్చిన దరఖాస్తుల పరిశీలన చేసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరి ష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్ ఐ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ మట్టయ్య, జూనియర్ అసిస్టెంట్లు విజయలక్ష్మి నాగమ్మ, శ్రీనివాస్, యాదగిరి, సందీప్ ఇతర సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆసరాగా జనసేన



**గరిడేపల్లి, జూన్ 4, ప్రభాతవార్త:**

బాధిత కుటుంబాలకు బాధ్యతగా జనసేన పార్టీ ఆసరాగా నిలుస్తుందని హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికుప్పల నాగేశ్వరరావు అన్నారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండి ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ప్రమాద బీమా కింద 5 లక్షల రూపాయల చెక్కును బుధవారం ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్న మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర సైదులు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. దీంతో చనిపోయిన సైదులు కుటుంబానికి అండగా నిలిచేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సైదులు భార్య కుర్ర రమాదేవి కి ఐదు లక్షల రూపాయలు అందించినట్లు ఆయన తెలిపారు. పార్టీలో సభ్యత్వం కలిగి ఉండి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ ప్రమాదాల బారిన పడిన కార్యకర్తలను నాయకులను జనసేన అధినేత ఎల్లప్పుడూ అండగా ఉంటాడని, బాధిత కుటుంబాలకు బాధ్యతగా చేయూత అందించేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. మృతుడు కుర్ర సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విషయంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ శంకర్ గౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుం బానికి సహాయం అందించ గలిగామని తెలిపారు. దేశంలో ఏ పార్టీ కూడా చేయని విధంగా పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ప్రమాద బీమా పథకాన్ని జనసేన పార్టీ అమలు చేస్తుందని తెలిపారు. జనసేన పార్టీ అభివృద్ధి కోసం చురుకుగా పాల్గొంటూ పవన్ కళ్యాణ్ పై అభిమానాన్ని చూపుతున్న ఎంతోమంది ఉన్నారని వారందరికీ పార్టీ సభ్యత్వం ఇచ్చేందుకు కమిటీలు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు సామోజు నరసింహాచారి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య, మండల జనసేన పార్టీ నాయకులు కాశి, అందే శ్రీను, గిరి, గోపి, వీరబాబు, మోదాల అంజి, తోట సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో సమగ్ర సస్యరక్షణ పాటించాలి

**నేరేడుచర్ల జూన్ 4 ప్రభాతవార్త:**

రైతులుసమగ్ర సస్య రక్షణ చర్యలు పాటిస్తే వరిలో చీడ పీడల ఉధృతిని నివారించవచ్చని భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సి. హెచ్. పద్మావతి సూచించారు, వికసిత్ కృషి సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె రైతులకు పలు సూచనలు అందజేశారు, వరి పైరులో ఆశించు దోమ, కాండం తొలుచు పురుగు, ఆకు ముడుత, ఉల్లికోడు, కంకినల్లి, అగ్గితెగులు, ఎండాకు తెగులు, పొట్టకుళ్ళు యాజమాన్య పదత్తుల గురించి వివరించారు, రైస్ క్లినిక్ యాప్ గురించి వివరించారు, తక్కువ ఖర్చు తో అధిక దిగుబడి సాధించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించుకోవాలని అన్నారు నేరుగా వితే వరి సాగులో యాజమాన్య పదత్తుల పై ఆవగవాన కల్పించారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, వివిధ పంటలలో చీడపీడల యజమాన్య పద్ధతులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.పురాతన పద్ధతులతో పాటు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా దిగుబడి పెరుగుతుందని తెలిపారు తక్కువ ఖర్చుతో అధిక ఫలితాలు సాధించవచ్చుఅనిఅన్నారు. సేంద్రియ వ్యవసాయం, సమర్థ నీటి వనరుల ఉపయోగం, డ్రిప్ ఇరిగేషన్ అంశాలపై వివరించారు. కే .వి.కే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇన్ ఛార్జ్ డి.నరేష్ రైతులకు భూసార పరీక్ష కి మట్టిని సేకరించి విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం,



వాడకంలో రైతులకు కలిగే లాభాలను గురించి వివరించారు .మండల వ్యవసాయ అధికారి జావిద్ ఎరువులు ఒకే దఫా కాకుండా మూడు నాలుగు దఫాలుగా ఉపయోగించేలా రైతులు ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత,తదితర అంశాలపై రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నిర్మల , ఇఫ్ కోప్రతినిధి శరత్ ఇఫ్ కొమేనేజర్ వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల రైతుల కు హక్కు పత్రాలు ఇవ్వాలి

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు**

***పాలకవీడు,జూన్4,ప్రభాతవార్త:***

పోడు భూముల రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు, ఆయన బుధవారం పాలకీడులో మాట్లాడుతూ పాలకవీడు. మఠం పల్లి. చింతలపాలెం తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పోడు భూముల రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు, జిల్లా వ్యాప్తంగా పోడు భూములు అత్యధికంగా సాగు చేస్తున్న వారు పాలకవీడు మఠంపల్లి చింతలపా లెం మండలాల్లో ఉన్నారని, రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో పోడు రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు గుప్పించి ఓట్లు దండు కుంటూ వెళ్లిపోతున్నారే తప్ప తమ సమస్యకు పరిష్కారం చూడలేదని రైతులు వాపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక్నార లోకి వచ్చాక రాష్ట్రస్థాయిలో సమీక్షలు నిర్వహించి పోడు రైతులకు అనుకూలంగా ప్రకటనలు చేసిన ప్రజా ప్రతి నిధులు నేడు క్షేత్ర స్థాయిలో సమ స్యలకు



పరిష్కారం చూపడం లేదని తరచుగా అటవీశాఖ అధికారులు పోడు రైతులను వేధిస్తు న్నారని కేసులు నమోదు చేయడంతో ఎవరికీ చెప్పుకోలేక రైతులు ఆందోళన చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక లక్ష యాభై వేల మంది రైతులు అటవీ హక్కుచట్టం ప్రకారం హక్కు పత్రాలు పొందాల్సినప్పటికీ ప్రభుత్వ నుంచి సానుకూల నిర్ణయం లేకపోవడం వల్ల అటవీ అధికారులు దౌర్జన్యం చేయడం వల్ల వారు జీవనాధారం కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




## పిచ్చికుక్క దాడిలో పలువురు కి గాయాలు





**హుజూర్‌నగర్ రూరల్/ మఠంపల్లి ,జూన్4,ప్రభాతవార్త:**

పిచ్చికుక్క దాడిలో హుజూర్‌నగర్ మండలం అమరవరం, అంజలిపురం, మఠంపల్లి మండలం అల్లీపురం గ్రామాల్లో పలువురు గాయపడ్డారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం అల్లీపురం గ్రామం లో వీధిలోఉన్న మహిళలపై పిచ్చికుక్క దాడిచేసింది.గ్రామస్తులు అక్కడి నుంచి తరమటంతో ఆంజలిపురం గ్రామంలోకి వెళ్ళి మరికొందరిపై దాడి చేసి గాయపరిచింది.గ్రామస్తులు దాన్ని తరమడంతో అమరవరం లో ఉపాధిహామీ పనులకు వెలుతున్న కూలీలపై దాడి చేసి గాయపరిచింది. పిచ్చికుక్క స్వైరవిహారం చేయడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు అంతా ఏకమై కుక్కను చంపివేశారు. గాయపడిన వారిని హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో అన్నెం కనకమ్మ ,బుర్ర ప్రమీల ,ఎర్రు వీరయ్య ,బేత నర్మద,గోలి సత్యనారాయణ,చెప్పర పుల్లయ్య,సైదమ్మ,నీలం విష్ణు,ఉస్తెల లోకేశ్ రెడ్డిలకు చికిత్స పొందుతున్నారు.ఒక్క రోజులోనే పిచ్చికుక్క దాడిలో తొమ్మిదిమంది గాయపడినట్లు బాధితులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలనుంచి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు

**నేరేడుచర్ల జూన్ 4 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు అన్నారు, ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం ఎల్లారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సదస్సులు రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల చేసుకున్నట్లయితే సమస్యలు సత్వరంగా పరిష్కారం అవుతాయన్నారు, రైతులు భూ యజమానులు దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను, తమ పేర్లు రికార్డులో నమోదు కాకపోయినా తదితర సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు, ఆయా గ్రామాల్లోని నిర్వహిస్తున్న ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ మోనిక. ఆర్ ఐ నరసయ్య.ధరణి ఆపరేటర్ గణేష్. రైతు గంగా వేణుగోపాల్ రెడ్డి పలు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డులను సరెండర్ చేయాలి

**హుజూర్‌నగర్ టౌన్, జూన్ 4,ప్రభాతవార్త:**

ప్రభుత్వఉద్యోగులు తమవద్ద వున్న రేషన్‌కార్డులను సరెండర్ చేయాలని హుజూర్‌నగర్ తహసీల్దార్ నాగార్జునరెడ్డి తెలిపారు.బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వసంక్షేమ పథకాలు నిజమైన పేదవర్గాల లబ్ధిదారులకు మాత్రమే అందాలని తెలిపారు.గతంలో తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉండి ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు స్వచ్ఛందంగా తమ రేషన్‌కార్డులను వదులుకోవాలన్నారు. భార్యాభర్తలలో ఏఒక్కరు ప్రభుత్వ ఉద్యోగస్తులైనా,పేదవర్గాలకు ఇచ్చే బిపిఎల్ రేషన్‌కార్డును కలిగి ఉండకూడదని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబసభ్యులు తమ రేషన్ కార్డును సరెండర్ చేయకుండా సంక్షేమ పథకాలకు పొందిన,దరఖాస్తు చేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలి

**తుర్కపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త)**
పంట మార్పిడి పద్ధతులను రైతులు అవలంబించాలని వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య, డాక్టర్ రమ్యశ్రీ లు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం తిరుమలాపురం ,ములకలపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా తమ క్షేత్రంలో పచ్చి రొట్టె పెంపకమును వివరిస్తూ జీలుగా, జనుము,పెసర మినుములు



చల్లుకోవాలని అన్నారు. తర్వాత 45 రోజులకు సాగు పెట్టి పొలంలో బాగా కలియ దుండడం వలన చాలా ముగిగి భూమికి పోషకాలు లభిస్తాయని అన్నారు. రైతులు పంట మార్పిడి పద్ధతులు అవిలబించాలని అలా చేయడం వలన భూసారం పెరిగి చీడపీడలు ఉధృతి తగ్గుతుందన్నారు. నీటి యజమాన్య పద్ధతులు రసాయనిక ఎరువులు వాడటం గురించి వివరించారు. యూరియాలో డి ఏ పి వాడకాన్ని తగ్గించాలని, పెట్టుబడి ఖర్చు తగ్గించాలని అన్నారు. రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదులను భద్రపరుచుకోవాలని కల్తీ విత్తనాల నుండి బయటపడవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, శాస్త్రవేత్తలు అరుణకుమారి, అనిలా కుమారి, ప్రణతి, రాజ్ గురు, ఏఈవోలు దివ్య, జెస్సి, తిరుమలరావు ,పిఎసిఎస్ డైరెక్టర్ రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, రైతులు పాల్గొన్నారు

# యువతకు ఉపాధి అవకాశం కల్పించాలి

**తుర్కపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త)**
మండలంలో యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జూన్ 6న మండలంలో ముఖ్యమంత్రి బహిరంగ సభకు స్వాగతిస్తున్నట్లు, గత ప్రభుత్వంలో తుర్కపల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 72 లో 134 ఎకరాల ఇండస్ట్రియల్ కారిడాన్కు భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, అట్టి పనులను పూర్తి చేసి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని అన్నారు. చిన్న లక్ష్మాపురం వద్ద 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అక్కడ కూడా కాలుష్య రహిత కంపెనీలకు కేటాయించి మండలానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలో వంద పడకల



ఆసుపత్రి భవనాన్ని ప్రధాన రోడ్డుపై నిర్మించాలని అన్నారు. రైతులందరికీ సకాలంలో రైతు బంధు అందజేయాలని, రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. గ్రామానికి 50 లక్షల చొప్పున మండలానికి, నియోజకవర్గానికి, జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని అన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ పనులను మొదలు పెట్టినందుకు సంతోషిస్తున్నట్లు భూ నిర్వాసితులకు నాణ్యమైన పారితోష్కాన్ని ఇవ్వాలని, ఉపాధి కోల్పోతున్న వారికి ఉపాధి కల్పించాలని, పెండ్లి కానీ ఆడపిల్లలకు ప్రత్యేక ప్యాకేజీ నివ్వాలని కోరుతున్నట్లు అన్నారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ద్వారా ఇస్తున్న సాగునీరు అన్ని చెరువులను నింపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ముఖ్యమంత్రి వాసాలమర్రి దత్తత తీసుకొని 159 జీవో ప్రకారం 58 కోట్లను మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పలుగుల నవీన్ కుమార్ ,మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు ఏషా బోయిన రాజయ్య, బద్దు నాయక్, రాజేష్ నాయక్, భాస్కర్ నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, గడ్డమీది యాదగిరి, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు

# పంట అవసరాలకు సరిపడా పెట్టుబడులను ప్రభుత్వమే అందించాలి.

**ఆలేరు జూన్ 4 (ప్రభాతవార్త)**
రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు రైతాంగానికి విత్తనాలు ఎరువులను సరఫరా చేయడం,సకాలంలో పంట రుణాలను ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సరిపడా అందజేయడంలో, రైతు భరోసా నిధులను విడుదల చేయడంలో విఫలమైందని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి విమర్శించారు.బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ రైతులకు కావల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయకపోవడం,ప్రైవేట్ కంపెనీలు తమ ఆధీనంలో కల్తీ విత్తనాలు,



ఎరువులు పురుగు మందులు విచ్చలవిడిగా నిల్వచేసుకొని రైతులను మోసం చేయడానికి పూనుకుంటుంటే వాటి నివారణ కోసం ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.రైతులకు అన్ని రకాల పంటలకు సంబంధించిన బీమా సౌకర్యం కల్పించాలని కౌలు, పోడు రైతులకు కూడా వర్తింపజేయాలని, లైసెన్సు లేని వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి, జిల్లా కోశాధికారి బర్మ బాబు,పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గద్దం నాగరాజు, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య,మామిడాల బాల మల్లేష్,కర్రె స్వామి,తమ్మడి అంజయ్య, వంగాల నర్సింహారెడ్డి,గడ్డం మంకయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,యెలగందుల సిద్ధులు,ఆర్.ఉదయ్, కల్లెపు చంద్రయ్య,కడకంచి సత్యనారాయణ, సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ సొసైటీ చైర్మన్లు, పాడి రైతుల ఆందోళన

### పాల ట్యాంకర్ ను ఆపి చిల్లింగ్ సెంటర్ ముందు రాస్తారోకో

**రాజాపేట, జూన్ 4 (ప్రభాతవార్త)**
మదర్ డైరీ పాడి రైతుల బకాయి బిల్లులు, ప్రోత్సాహక నగదు వెంటనే చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాజపేట మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం ముందు పాల ట్యాంకర్ ను ఆపి రైతులు, పాల సొసైటీ చైర్మన్లు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలసీతలీకరణ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, రాజపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, ఇతర సొసైటీ చైర్మన్లు, పాడి రైతులు పాల్గొని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల్లో బకాయి బిల్లులు చెల్లించి ప్రోత్సాహక నగదు అందించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేయనున్నట్లు ముక్తకంఠంతో చెప్పారు. పాల ట్యాంకర్ ను రోడ్డుపై ఆపి నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈనెల 6వ, తేదీన తుర్కపల్లి మండలం కు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ బీర్ల ఐలయ్య మదర్ డైరీ రైతుల సమస్యలు వివరించి పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ అట్టి వినతి పత్రాన్ని రాజపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. అట్టి వినతి పత్రాన్ని నమిల మహేందర్ గౌడ్ కు అందజేశారు. నిరసన కార్యక్రమానికి సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుల్ల లింగం మద్దతు తెలుపుతూ మాట్లాడారు.

## యాదగిరి గుట్ట వార్త

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




**తుర్కపల్లి ,జూన్ 4 (ప్రభాతవార్త)**
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు .బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు కొరకై ప్రచార జాతర తుర్కపల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మౌలిక వసతులు కల్పనకు కృషి జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాచారి ,ఆడిట్ కమిటీ కన్వీనర్ రమణకర్, సభ్యులు సిద్ధులు, జిల్లా నాయకులు దర్శనం వెంకన్న ,రవి, ఉప్పలయ్య, నరేష్, రాజకుమార్, శ్రీమన్నారాయణ, రమేష్, రాములు, ఋషి ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, తుటి వెంకటేశం, తలారి మాతయ్య, కట్కూరి వెంకటేష్, పాల్గొన్నారు

### కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**తుర్కపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం కొండాపురం, శ్రీనివాసపురం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు





## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

*.సూర్యాపేట టౌన్, జూన్ 04, ప్రభాతవార*

్త:సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నమన్నారు.ఈ నేపథ్యంలో సూర్యాపేట మండలం 03,ఆత్మకూర్05, పెన్ పహాడ్04,చివ్వేంల06, సూర్యాపేట పట్టణం 20 మంది లబ్దిదారులకు మొత్తం 38 చెక్కులు 15 లక్షల 9500 రూపాయల విలువ చేసే చెక్కులను రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు సూర్యాపేట నియోజకవర్గానికి మొత్తం 87 మంది లబ్ధిదారులకు 34 లక్షల 9500 విలువ చేసే చెక్కులు అందించామన్నారు.అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం



సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ,దివ్య, మందాడి శేఖర్,నాగుల వాసు,మద్దెబోయిన శ్రీనివాస్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, సిరివెళ్ల శబరినాథ్,అనంతుల యాదగిరి, మాద నవీన్, పందిరి మల్లేష్,గండూరి రమేష్, గద్దల శిరీష శేఖర్,అంతటి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 04, ప్రభాతవార్త:*

100 రోజుల ప్రణాళికలో భాగంగా 3 వ రోజు సూర్యాపేట పట్టణంలోని 3 వ వార్డు బిబి గూడెం నందు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు కార్యక్రమంపై అవగాహన నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు ఆయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షి ంచు కోవాలి అని అన్నారు.. అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు, వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి ని టెస్టింగ్ చేయించుట జరిగింది.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘులు




చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిథిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ ఇ తిరుమలయ్య , యాదగిరి ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి ఎడ్ల వినోద్ ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,వసీం తదితరులు పాల్గొన్నారు..

## బ్రహ్మోత్సవం దేవాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు కరపత్ర ఆవిష్కరణ

*సూర్యాపేట టౌన్, జూన్ 04, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత అమ్మవారి బ్రహ్మోత్సవం నేడు(గురువారం) ఒక్కరోజు అత్యంత వైభవపేతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయ ప్రాంగణంలో 30వ వార్షికోత్సవ కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 1995 జూన్ 8న సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత అమ్మవారిని జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతులు శ్రీ అభినవోద్దండ నృసింహ భారతి మహాస్వామి కరకమలములచే ప్రతిష్టించుకొని 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఉదయం 6 గంటలకు దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సంతోషిమాత, శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ లక్ష్మీ ్మ గణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత, మానసా దేవి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకము,ఉదయము 7.45 నిమిషములకు కలశ స్థాపన, ఉదయం 10 గంటలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకము గా సామూహికంగా కుంకుమార్చన, పసుపు కొమ్ముల పూజ, గాజుల పూజ, పుష్పార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు,పబ్బ ప్రకాశరావు ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, అన్నదాన నిర్వాహకులు దేవర్శెట్టి సోమయ్య, కమిటీ సభ్యులు గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్, దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ భక్తులు కారం శెట్టి అంజయ్య, యాద గురునాథం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

*నూతనకల్... జూన్ 04 ప్రభాతవార్త*

గ్రామాలలో ఉన్న భూ సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి చట్టం అమలు చేస్తున్నామని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి టౌన్ సిఐకి ఘనంగా సన్మానం



*భువనగిరి ,జూన్ 4 ప్రభాతవార్త :*

భువనగిరి టౌన్ నూతన సీఐ గా విధుల్లో చేరిన రమేష్ ను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మర్యాదపూర్వక కలిసి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని సిఐ కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో శ్రీరామ్ శరత్, కంఠం కిషోర్ పటేల్, నర్సింగ్ రావు ,విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కొమర మల్లు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*నూతనకల్,. జూన్ 04 ప్రభాతవార్త...*

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు వేల్పుల కొమర మల్లు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం ఆయన భౌతి కాయానికి కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో దరిపెల్లి వీరన్న బంటు బద్రి ఇరుగు కిరణ్ గుణగంటి వెంకన్న ఏర్పుల కిరణ్ తదితరులు నివాళులర్పించారు




## తుంగతుర్తిఏడీఏగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.రమేష్ బాబు

*తుంగతుర్తి. జూన్ 4. ప్రభాతవార్త .*

వ్యవసాయ శాఖ ఏడీఏగా ఎల్.రమేష్ బాబు పద వి బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈయన గద్వాల జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఇంఛార్జ్ ఏడీఏగా బాలకృష్ణ పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులు ప్రభుత్వం గుర్తింపు పొందిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదు తీసుకొని భద్రపరుచుకోవాలని, రైతులు ఒకే రకం పంటలు పెట్టకూడదని, రెండు, మూడు రకాల పంటలు పెట్టుకుంటే దిగుబడి ఎక్కువగా వస్తుందని, నకిలీ విత్తనాలతో భూసారం దెబ్బతింటుందన్నారు. అనంతరం ఏడీఏ రమేష్ బాబును కార్యాలయ సిబ్బంది, ఎరువుల డీలర్లు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏవోలు, ఏఈవోలు, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ కాలేజీలో లెక్చరర్‌గా ద రఖాస్తు చేసుకోండి

*తిరుమలగిరి జూన్ 04 ప్రభాతవార్త .*

తిరుమలగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను అప్ గ్రేడ్ చేసిన కళాశాలలో లెక్చరర్ గా పనిచేయుటకు మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ ఐ. శాంతయ్య కోరారు. బుధవ్నార ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలను అప్ గ్రేడ్ చేసి అందులో ఇంగ్లీష్ మీడియం లో ఎం పి హెచ్ డబ్ల్యూ ఇంగ్లీష్ కోర్సులు నర్సింగ్ బోధించ డానికి మహిళలు ఇంగ్లీష్ మీడియంలో ఎం ఏ బి ఈ డి,పి జి నర్సింగ్ చేసిన వారు ఈ నెల 8 వరకు మండలవనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మూడు దశాబ్దాలుగా ఎనలేని సేవలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*



)కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పనిచేస్తున్న అబ్దుల్ సత్తార్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో అబ్దుల్ సత్తార్ ను ఎస్పీ నరసింహ ఘనంగా సన్మానించారు. మూడు దశాబ్దాలుగా పోలీస్ శాఖలో ఎనలేని సేవలు అందించారన్నారు. పోలీస్ సిబ్బంది ఎప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఎస్పీ అన్నారు. పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ అనంతరం కూడా ప్రజాసేవలో పాల్గొనాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఏ ఆర్ ఎస్ ఐ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొమర మల్లు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*నూతనకల్,. జూన్ 04 ప్రభాతవార్త...*

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు వేల్పుల కొమర మల్లు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం ఆయన భౌతి కాయానికి కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో దరిపెల్లి వీరన్న బంటు బద్రి ఇరుగు కిరణ్ గుణగంటి వెంకన్న ఏర్పుల కిరణ్ తదితరులు నివాళులర్పించారు

# కుమ్మరి వృత్తిని కాపాడాలి

## .ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

చౌటుప్పల్, జూన్ 4 (ప్రభాతవార్త)కుమ్మరి వృత్తిని ప్రభుత్వం కాపాడాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో కుమ్మరి వృత్తిదారులు చేస్తున్న కుండల పరిశ్రమను బుధవారం ఎమ్మెల్సీ సత్యం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుమ్మరులు మట్టి పరికరాలు తయారు చేసుకోవడానికి ప్రభుత్వం సహకారం అందించాలని,కుమ్మరి వృతి దారులకు 100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కుండలు తయారు చేస్తున్న వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. మట్టి పరికరాలు తయారు చేస్తున్న కుమ్మరి వృత్తికి స్థలాలు లేవని, ప్రతి గ్రామానికి రెండు ఎకరాల భూమి కేటాయించినట్లయితే కుండలు కాల్చుకోవడానికి, వాముల నిర్మించుకొని షెడ్లు వేసుకుని చేసుకోవడానికి అవకాశం ఉంటుందని పాటరి ట్రైనింగ్ సెంటర్లు పెట్టి గృహపకరణాలు తయారు చేసుకోవడానికి శిక్షణ ఇచ్చి ఈ కుటీర పరిశ్రమకు ప్రభుత్వ సహకారం అందించినట్లయితే కుమ్మరి వృత్తిదారులు, యువకులు నేర్చుకునే



అవకాశం ఉందని, చెరువులో ఉన్న మట్టిని ప్రభుత్వమే అందించాలని, భేషరతుగా మట్టి తీసుకొచ్చుకోవడానికి అవకాశం ఇవ్వాలని కుమ్మరులు కోరారు. వృత్తి పరికరాలు అధునాతనమైనవి వచ్చినందున సబ్సిడీతో పరికరాలు అందించాలని, మట్టి పరికరాలు తయారు చేస్తున్న కుమ్మరులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ సత్యం వెంట సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, రొండి నరసింహ, టంగుటూరి రాములు, ఎస్ ఏ రహమాన్, దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు

.సూర్యాపేట టౌన్, జూన్ 04, (ప్రభాతవార్త):

నేడు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా బాల్ భవన్ సమ్మర్ క్యాంప్ నందు బాల్ భవన్ మరియు జ్ఞాన సరస్వతి కళా వేదిక బుర్రి వెంకటేశ్వర్లు అలియాస్ జూనియర్ ఘంటసాల సంయుక్త ఆధ్వర్యంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అతిథిగా విచ్చేసిన బాల్ భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు విశ్రాంత అధ్యాపకులు కవి హమీద్ ఖాన్ గారు మాట్లాడుతూ చెవిలో అమృతం పోసినట్టు ఉండే ఆయన స్వరం అజరామరం ,వారు పలు భాషల్లో పాడారని,కొందరు యువ నటులకు ఆయన పాట స్వరంతో గుర్తింపు వచ్చిన సందర్భాలు ఉన్నాయని,వారు కరోనా మహమ్మారి బారిన పడి మనకు దూరం అవడం బాధాకరం అని,పద్మశ్రీ ,పద్మ భూషణ్ ,పద్మ విభూషణ్, పలు నంది అవార్డులు ప్రశంసలు అందుకున్న మహనీయుడనీ,తెలుగు భాషకు తెలుగు పాటకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వారి గానంతో వచ్చిందని,అదొక స్వర్ణ యుగమని అన్నారు. తదుపరి బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో కళాకారుల కళల విలువ ఎనలేనిదని, మాటేరని చిన్నదాని కళ్ళు పలికే ఊసులు అంటూ ఊపిరి సల్పకుండ పాడే వినూత్న ప్రయోగాలు చేశాడని, నటనలో కూడా తాను తీసిపోకుండా తనదైన శైలిలో ప్రేమికుడి లో తండ్రి పాత్ర,మిధునం లో వృద్ధ దంపతులుగా, పలు పాత్రలు పోషించారు అని గుర్తు చేశారు. మువ్వలా నవ్వకలా ముద్ద మందారమా



,బలపం పట్టి భామ ఒళ్ళో అ ఆ ఇ ఈ నేర్చుకుంట, గజ్జె ఘల్లుమన్నదో గుండె జల్లు మన్నదో,, నీ కోసం నీ కోసం, ప్రియ రాగాలే గుండె లోన అంటూ ఎన్నో ప్రేమ పాటలు,జాబిల్లి కోసం ఆకాశ మల్లె వేచాను నీ రాకకై అంటూ ప్రేయసి ఎడబాటు ను బాధ తో వ్యక్త పరుస్తూ,లింగాష్టకం, శివాని భవాని,జగదానంద కారక అంటూ ఎన్నో భక్తి పాటలు మనకి పాడి వినిపించారు. పాడుతా తీయగా ప్రోగ్రాం ఏర్పాటు చేసి ఎందరో చిన్నారుల చేత పాడించారు,యువ గాయకులుగా తీర్చి దిద్దిన మహనీయుడు.ఆయన మన మధ్య తన గానంతో సజీవంగానే వుంటారని,ఆయన గురించి చెప్పాలంటే మాటలు సరిపోవని,ఆయనను ఆదర్శంగా తీసుకుని పాడాలని ఆసక్తి కలిగిన వారు బాల భవన్ ను సంప్రదిస్తే శిక్షణ అందిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి క్రాంతి కుమార్,మోనిక, బాల భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమ, సత్యనారాయణ సింగ్, అనిల్, సాయి, వీరు, పద్మ, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్ని విధాలా మేలు చేయటమే భూ భారతి ప్రధాన ఆశయం

## - జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

మేళ్లచెరువు జూన్ 4 (ప్రభాతవార్త)

మండలంలోని రేవూరు మేళ్లచెరువులో రేషన్ దుకాణంలను అధనపు కాలెక్టర్ రాంబాబు తనిఖీ చేశారు సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు రేషన్ కార్డుదారులందారు. సన్న బియ్యంతినలని కోరారు. బుధవారం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన భూ భారతి రెవిన్యూ సదస్సు ల ప్రారంభసభలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబా బు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా మేలు చేయడమే భూ భారతి రెవిన్యూ సదస్సు ల ప్రధాన ఆశయమని అన్నారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధి ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. భూ భారతి చట్టం గురించి, రెవిన్యూసదస్సు ల గురించి సుదీర్ఘంగా వివరించారు. సభలో రైతుల నుంచి 288 దరఖాస్తులను అధికారులు తీసుకున్నారు. అన్ని దరఖాస్తులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు,తహసిల్దార్ నూకల రాజేంద ర్‌రెడ్డి,ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ,లూనావత్‌శ్రీధర్‌నాయక్,రామిడి జానకి రాంరెడ్డి,మహ మ్మద్ మోషన్‌బాబా,హసావత్ సుశీల,వె ంకటేశ్వం ్లు,ఇందిర,యూసుఫ్,నర్సింహారావు,శేఖర్‌బాబు,సునీల్,జానీ,కాశయ్య,మారు ్క,గ్రామ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లుతోపాటు రెవిన్యూ సిబ్బంది,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు, అదిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పాశం మనుశ్రీ పుట్టిన రోజున 100 మందికి అన్నదానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 4

నార్కట్ పల్లిమనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 278 వ రోజున నార్కెట్ పల్లి ఏడవెల్లి వాస్తవ్యులు ఎన్ఆర్ఐ పాశం గోపాల్ రెడ్డి హేమలత కూతురు పాశం మనుశ్రీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి మనం స్వచ్ఛంధ సంస్థ ద్వారా అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఇక్కడ మూడవ సారి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, తమ కూతురి పుట్టినరోజున ఇక్కడ నిజమైన నిస్సహాయులు బిక్షాటన చేసే వారి ఆకలితో వున్నవారికి కడుపు నిపింటం పుణ్యకార్యంగా




భావిస్తున్నామన్నారు. ఇది పేదవాడి ఆకలి తీర్చే చోటు అని గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవెల్లి మాజీ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, సామ యుగేందర్ రెడ్డి, గుర్రం సత్యం, అలుగుబెల్లి రాజశేఖర్ రెడ్డి, గాయత్రి టెక్ టైల్స్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు .




# పంతంగి టోల్‌ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న పశువుల లారీ పట్టివేత

చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేట్ వద్ద హైదరాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున వాహనాలను తనిఖీ చేస్తుండగా అశోకా లేలాండ్ వాహనంలో అక్రమంగా ఎద్దులను తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. పట్టుబడిన వాహనంలో ఐదు ఎద్దులు ఉనానయిన, అట్టి పట్టుబడిన పశువులను నవాబ్ మార్కెట్ జనగం నందు కొనుగోలు చేసి తుక్కుగూడకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ ఎండి.ఉమర్, ఎండి.ముజాయద్‌లపై కరేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ నర్సి రెడ్డి తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిరక్ష్యం

## . తృటిలో ప్రాణాపాయం నుండి బయట పడిన వ్యక్తి.

నాగారం జూన్ 4 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ పంచాయతీలో వ్యవసాయ బావుల వద్ద కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ ను బుధవారం రిపేర్ కి తరలించే క్రమంలో విద్యుత్ అధికారులు నిరక్ష ్యం వహించడం వల్ల విద్యుత్ షాక్ తగిలి కన్నెబోయిన విజయ్ కుమార్ అనే వ్యక్తి తృటిలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ప్రకారం కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో తొలగించి రిపేర్ పంపాల్సి ఉండగా అధికారులు తమకేం పట్టనట్టు నిరక్ష ్యంగా వ్యవహరించడంతో రైతులే స్వయంగా ట్రాన్స్ఫార్మర్ ను రిపేర్ కు తరలించడానికి వెళ్లారు. అధికారులు అన్నీ కలెక్షన్లు తొలగించినామని చెప్పడంతో ట్రాన్స్ఫర్ పైకి వ్యక్తి వెళ్లి కలెక్షన్లు రిమూవ్ చేస్తున్నారా ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలి కింద పడి స్పృహ కోల్పోయాడు. పక్కనే ఉన్న రైతులు సమయస్ఫూర్తితో సిపిఆర్ చేయడంతో తిరిగి స్పృహలోకి వచ్చారు. వెంటనే క్షతగాత్రుని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు

# అలుగు వర్షిణిని సస్పెండ్ చేయాలి

## -ఎమ్మార్పీఎస్ నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 4

ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణిని సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెర్కుపల్లి శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి బహుజన విద్యార్థులను కించపరుస్తూ ఎవరి బాత్రూంలను వారే కడుక్కోలని అన్నాడం సమంజసం కాదని, వెంటనే క్షమాపణ చెప్పి,ఆ ఐఎఎస్ అధికారిణిని సస్పెండ్ చేయాలని కుల వివక్ష పోయినప్పుడే సమాజం



బాగుపడుతుందని అన్నారు. ఆమెపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నామెదు చేయాలని డిమాండ్ చేశారు .

## భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

*ప్రభాత వార్తా సుబేదారి*

: భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా



కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు

*జూన్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఇటీవల వార్తా పత్రికలో మున్సిపల్ అధికారుల నిరక్ష ్యంల్ల కారణంగా కంపు కొడుతున్న హనుమకొండ ఆర్టిసి బస్టాండ్ అనే వార్తకు స్పందించిన చీఫ్ మున్సిపల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రాజారెడ్డి తన బృందంతో హనుమకొండ బస్టాండ్ కి వచ్చి బస్టాండ్ టాయిలెట్ డ్రైనేజీ నుండి దుర్గంధం నీరు బయటకు రావడంతో బస్టాండ్ ఆవరణ మొత్తం దుర్గంధంతో భరించలేని వాసన గమనించారు. ప్రతినిత్యం హనుమకొండ బస్టాండ్ కు వచ్చే వేలాదిమంది ప్రయాణికులు ఇబ్బందులను కూడా గమనించారు. దుర్గం దానికి ప్రధాన కారణం బస్టాండ్ వెలుపల రోడ్ లో ఉన్న డ్రైనేజీ సిస్టంలో నీరు ఆగిపోవడం, దానితోపాటు బస్టాండ్ లో ఉన్న హనుమకొండ ఆర్టిసి క్యాంటీన్ నీరు కొంత క్యాంటీన్ వెనుక భాగం లో ఆగిపోవడం రెండు కారణాలవల్ల దుర్గంధం బయటికి వస్తుందని రాజారెడ్డి తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు రోజులలో బస్టాండ్ వెలుపల మొత్తం డ్రైనేజీ సిస్టం మొత్తాన్ని క్లియర్ చేస్తానని ఆర్టీసీ అధికారులకు ఆయన హామీ ఇచ్చారు. ఆర్టీసీ అధికారులు కూడా బస్టాండ్ లోపల ఉన్న హోటల్ నుండి వచ్చే నీటి డ్రైనేజీ నీ క్లియర్ చేయిస్తామని తెలిపారు. బస్టాండ్



క్యాంటీన్ వారికి నోటీస్ ఇచ్చి వారికి మున్సిపల్ అధికారులు 5000 రూపాయలు ఫైన్ వేయటం కూడా జరిగింది. అంతేకాక నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ వెలుపల రోడ్డు ను అనుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్న రోడ్డు ప్రక్కన దుకాణాల ను వెంటనే తొలగించాలని దుకాణాల వారికి చీఫ్ మున్సిపల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కన నిర్మించిన షాపుల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, ఏ ఈ హరికుమార్, మున్సిపల్ జవాన్ తో పాటు ఆర్టీసీ వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, డిప్యూటీ ఇంజనీర్ ఆంజనేయులు, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్పాల్గొన్నారు.

## . ప్రభుత్వం విద్య సంస్థలల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*జూన్ 4, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్*



:బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఈఓ జ్ఞానేశ్వర్ కి ప్రభుత్వ విద్యా సంస్థలల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ విద్య సంస్థల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులు లేరని సాకుతో 2000 ప్రభుత్వ పాఠశాలలో మూసివేయాలని ప్రభుత్వం పునుకుంటుందని ఇలాంటి ఆలోచన లను మానుకోవాలని, అలాగే కార్పొరేటర్ ప్రైవేట్ పాఠశాలలో యజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలు నెలకొల్పుతున్నారు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు, వీరిమీద చర్యలు తీసుకోవాలని కోరుతూ, విద్య హక్కు చట్టం అమలు చేయాలని,ప్రతి పాఠశాలలో చట్ట ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు ఇచ్చేలాగా కార్పొరేట్ ప్రైవేటు ప్రతి విద్యా సంస్థల్లో చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాది ఫీజు నియంత్రణ పై చర్యలు తీసుకోవాలి అని డిఈఓ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్, రాజేష్, అనిల్ పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ని కలిసిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

*జూన్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :మాజీ*



మంత్రివర్యులు, సిద్దిపేట శాసనస భ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని హరీష్ రావు ఇంటి వద్ద బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల బొకే ఇచ్చి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ కార్యవర్గం డిమాండ్

*జూన్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఉమ్మడి వరంగల్ జిల్లా లోని బీసీ ఎస్సీ ఎస్టీ కార్యవర్గము అన్ని జిల్లాల కేంద్రాలలో అమరవీరుల స్థూపాల ముందు నిరసన తెలియజేశారు. హనుమకొండ అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేస్తూ తెలంగాణ సాధనలో అనేకమంది బీసీ ఎస్సీ ఎస్టీ సభ్యులే అమరులై తెలంగాణను సాధించుకున్నాము. తెలంగాణ ప్రభుత్వము ఈరోజు వరకు కనీసము అమరవీరుల కుటుంబాల కు ఎలాంటి సహాయ సహకారాలు అందించ కుండా ఈరోజు దాని యొక్క ఫలితాలు అన్నీ కూడా అగ్రవర్ణాల ఉన్నతికి ఒక అమృతంలాగా ఉపయోగపడుచున్నావి అని అన్నారు. తెలంగాణ సాధన కోసం అమరులైనటువంటి అనేక ఉద్యమాలు చేసినటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరికీ ఎలాంటి అవకాశాలు లేకుండా ఇవాళ ఒక విషసంస్కృతి తో పాటు ఎలాంటి ప్రభుత్వ ఫలాలు అందించకుండా దూరానికి నెట్టి వేయబడుతున్న సందర్భంగా బీసీ ఎస్టీ ఎస్టీ సభ్యులందరూ మంగళవారం అమరవీరుల స్థూపాల ముందు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడానికి వెళ్లినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగము వారు అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వడం వలన అన్యాయంగా అక్రమంగా మంగళవారం రోజున బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లాల కార్యవర్గాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నివాళులు అర్పించడానికి వచ్చినప్పుడు ఎక్కడికక్కడ నిర్బంధించి కనీసం శ్రద్ధాంజలి ఘటించ కుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం నుండి సాయంత్రం 8 గంటల వరకు నిర్బంధించి కూడా ఒక ఉక్కు పాదంగా బీసీ ఎస్సీ ఎస్టీల పైన మోపుచున్నందుకు బహుజనులందరూ కూడా నిరసన తెలుపుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బి సి, ఎస్ సి, ఎస్ టి ల ఉన్నత కొరకు పాటుపడుతుందని ఇప్పటివరకు అనుకున్నాము. . 92 శాతం ఉన్నటువంటి బహుజనులకు రాజ్యాంగబద్ధంగా అందవలసినటువంటి పదవులు అన్నీ కూడా అందాలనే ఉద్దేశంతోటి ఈ నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇప్పటికైనా ఈ బహుజనులకు న్యాయబద్ధంగా రావలసినటువంటి సంక్షేమ ఫలాలు అన్నీ కూడా అదే విధంగా విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో వారికి సముచితమైనటువంటి స్థానాన్ని కల్పించాలని ఒక పత్రికా ప్రకటనలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ కన్వీనర్ డాక్టర్ చందా మల్లయ్య పత్రికా ముఖంగా వారి ప్రసంగంలో ఆవేదనను వెలిబుచ్చారు.

## పింగిలి మహిళా కళాశాల అడ్మిషన్ కరపత్రం విడుదల చేసిన పశ్చిమ ఎమ్మెల్యే

*ప్రభాత వార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 4 :*

స్థానిక పింగిలి ప్రభుత్వ మ హిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)



హనుమకొండ విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.పింగిళి కళాశాల 2025 26 అడ్మిషన్ కరపత్రాన్ని ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు.కళాశాలలోని సైన్సు ,ఆర్ట్స్,కామర్స్ మొదలైన అన్ని విభాగాలలో బోధనను అందిస్తున్న అధ్యాపకులకు నెట్, సెట్, ఎంఫిల్, పి హెచ్ డి మొదలైన విద్యార్హతలు మరియు దశాబ్దాల సుదీర్ఘ బోధనాఅనుభవం ఉండటం వలన నాణ్యమైన విద్యను విద్యార్థినులకు అందిస్తున్నారనీ, కళాశాలలో విద్యార్థినులకు అన్ని రకాల వసతులు, అత్యాధునిక బోధన అందిస్తున్న పింగిళి కళాశాలలో విద్యార్థినులు చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి మాట్లాడుతూ కళాశాలలో బి.ఎ, బి.కాం, బి.బి.ఎ, బీఎస్సీ లైఫ్ సైన్స్, బి.ఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సులలో పాటు ఈ విద్యా సంవత్సరములో ప్రస్తుత కాలాని అనుగుణంగా డిగ్రీలో రెండు కొత్త కోర్సులు ప్రారంభించా మన్నారు.బి.ఎస్సీలో హెల్త్ కేర్ మేనేజ్మెంట్, బి.కాం లో ఈ కామర్స్ ఆపరేషన్ కోర్సులు విద్యార్థినులకు అందుబాటులో ఉన్నాయన్నారు . కావున ఇంటర్ పాసైన విద్యార్థినులు కళాశాలకు వచ్చి దోస్త్ ద్వార ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

## నాసిర్ మరణము చాలా బాధాకరమైన

*ప్రభాతవార్త సుబేదారి:*



బుధవారం రోజు సాయంత్రం హనుమకొండ జేఎన్ఎస్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ లోని సీనియర్ క్రీడాకారులు మహమ్మద్ నాసిర్ యొక్క సంతాప సభలో యంగ్ స్టార్ జట్టు సీనియర్ క్రీడాకారులు రిటైర్డ్ ఎమ్మార్వో రవీందర్ ప్రొఫెసర్ ఎర్రగడ్డ స్వామి కొమురారెడ్డి సుదర్శన్ మల్లారెడ్డి పాల్గొని నాసిర్ తో గడిపిన క్షణాలు మధురస్మృతులను గుర్తు చేసుకుని జూనియర్ క్రీడాకారులకు నాసిర్ యొక్క మెలకువలు వివరించి పాత జ్ఞాపకాలను తోటి క్రీడాకారులతో పంచుకున్నారు ఈ కార్యక్రమంలో నాసిర్ యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జేఎన్ఎస్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని నాసిక్ సాబ్ కి నివాళులర్పించారు

## లారీని ఢీ కొట్టిన కారు లారీ డ్రైవర్ నిరక్ష్యాన్లికి సాఫ్ట్ వేర్ ఉద్యోగి బలి

*ఐనవోలు,ప్రభాతవార్త*

లారీని కారు ఢీ కొట్టిన ఘటనలో లారీ డ్రైవర్ నిరక్ష్యాన్లికి ఎంతో భ విష్యత్తు ఉన్న ఓ సాఫ్ట్వేర్ ఉద్యో గిని మృత్యువు కబళించింది.ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదా వరిఖని గ్రామానికి చెందిన చింత కింది శివ సాయి(29) అనే వ్యక్తి ఖమ్మంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా జీవనం సాగిస్తున్నాడు.బుధవారం తెల్లవారుజామున తన సొంత కారులో ఖమ్మం నుండి వరంగల్ కు బయలుదేరాడు.ఈ క్రమంలో ఖ మ్మం నుండి వరంగల్ వైపు సి మెంట్ బస్తాలతో వెళ్తున్న లారీ ఐనవోలు మండలం పంతిని గ్రామం హెచ్పీ పెట్రోల్ పంపు వద్దకు చేరు కోగానే ఎటువంటి ఇండికేషన్ ఇవ్వ కుండా లారీ డ్రైవర్ సడన్గా రోడ్డు పై లారీని నిలిపాడుమృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా శివ సాయికి వివాహం కాలేదు.అడికి ఇద్దరు అక్కలు ఉన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### .అనర్హులు, పైరవీకారులు ప్రభుత్వ పథకాలు పొందితే క్యాన్సల్ చేయిస్తా.
### ..పేదల సొంతింటి కల సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకం
### లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్తఅర్హులైన

ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంత ఇంటి కల సహకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొని రావడం జరిగిందని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు . చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపూర్ మండలాలలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లడుతూ నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలస్యమైన విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత మాపై ఉందన్నారు. గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో తమ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలను అందజేశారు తప్ప అర్హులైన పేదలను పట్టించుకోలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనర్హులు, పైరవీకారులు ప్రభుత్వ పథకాలను పొందితే వాటిని క్యాన్సల్ చేయించడం జరుగుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి స్టీలు, సిమెంట్ యాజమాన్యంతో మాట్లడి తక్కువ ధరకు సిమెంటు, స్టీల్ అందించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. స్టీలు, సిమెంటు ధరలు పెరిగిన విషయాన్ని జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి తనను ఎమ్మెల్యేగా రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత పరంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించడం జరుగుతుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. మొదటి ప్రాధాన్యతగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు అతి తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి బేస్మెంట్ వాల్స్, పై కప్పు కు ప్రభుత్వం ద్వారా మిగతా డబ్బులను పేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంచి రోజులు ఉన్నాయని ప్రతి ఒక్క లబ్ధిదారులు అతి తొందరగా ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నారాయణపురం సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పాశం సంజయ్ బాబు, బత్తుల విప్లవ కుమార్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బొడిగ అరుణ బాలకృష్ణ, కొయ్యడ సైదులు గౌడ్, ఎండి హన్ను, గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, వీరమల్ల భానుమతి వెంకటేశం తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి**

మాడుగులపల్లి, జూన్ 04(ప్రభాతవార్త





ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, భగవంతుని పట్ల నమ్మకం కలిగి ఉండాలని, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను గౌరవించాలని మండలంలోని, భీమనపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, భూమి పూజ కార్యక్రమంపాల్గొని మాట్లాడారు.గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట,గ్రామ దేవతల గుళ్ల నిర్మాణం, చేపట్టాలనే నిర్ణయం మేరకు స్థానిక నాయకులతో కలసి భూమి పూజా కార్యక్రమం లో, భీమనపల్లి మాజీ సర్పంచ్ కందిమళ్ళ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నామిరెడ్డి సంతోష్ రెడ్డి, నామిరెడ్డి గోపాల్ రెడ్డి, నామిరెడ్డి వెంకట్ రెడ్డి, మేడి కిషోర్, నంద్యాల జనాయ్య, నంద్యాల సతీష్, లోడంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు జూన్ 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాల యంలో బుధవారం సందర్భంగా సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, వి శేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజివెంకట నారాయణ,వామ దేవ శివాచార్య,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

# కందిబండలో ఘనంగా సుదర్శనహోమము, గ్రామోత్సవం



మేళ్లచెరువు జూన్ 4 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో బుధవారం శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామివారి నూతన దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా సుదర్శన హోమములు, గ్రామోత్స వములు, లక్ష్మి గణపతి హోమములు, లక్ష్మినర్సి ంహ హోమములు, 14 రకాల హోమయాగములు, మహా శాంతిహోమములు, ఊంజల సేవ,విశ్వక్సే న ఆరాధన, అష్టోత్తర శతకలశ స ్నపన, ద్వాదశ సూక్తపారాయణము, సర్వ దైవత్వహోమము, సుదర్శన స్తోత్రపారాయణము, నూతన దేవతామూర్తుల విగ్రహముల ఊరేగింపు, కుంభార్చన, సర్వదేవతా ఆహ్వానము, ధాన్యాదివాసము, పుష్పాదివాసము, పంచశయ్యాదివాసము, ద్వార దేవతార్చన, స్వామివారికి రా జోపచార సహిత ప్రభుత్వసేవ, బహుపరాక్‌లు, చతుర్వేద పారాయణములు, సహస్ర దీపాలంకరణ, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. నా భిశిల, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా విఘ్నేశ్వరపూజ, జపఅనుష్టానములు, విగ్రహముల ఊరేగింపులు, మహాలింగార్చన, చండీహోమములు, రు ద్రహో మములు, దుర్గ హోమములు, స్త్రీ సూక్త, పురుష సూక్త, మన్యుసూక్త హోమము, ఫలాదివాసము, శయ్యాదివాసము, చతుర్వేద పారాయణములు, విశేష అర్చన లు, పూజలు వైభవంగా జరి గాయి. గురు వారం మహాప్రతిష్ట కార య క్రమాలు, మహా అన్నదానం, పలు కార్య క్రమాలు భారీ స్థాయిలో నిర్వహిస్తామని, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులు పాల్గొంటారని, గ్రామ ప్రజలంతా అన్నప్రసాద కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక సుబ్రహ్మణ్యశర్మ,బొర్రా వాసుదేవ ాచార్యులు,గోపాలా చార్యు లు,శ్రీనివాస ాచార్యులు, కేశవాచా ర్యులు,నర్సి ంహాచార్యులు,గాయం గోపిరెడ్డి,పొనగండ్ల చినవీర ారెడ్డి,బూదా టి వెంకటరెడ్డి,పత్తిపాటి నాగిరెడ్డి,పొనగండ్ల మహే ం ద్రరెడ్డి,పత్తిపాటి చినవీరారెడ్డి,కొండా వెంకటేశ్వర్లు,కందిబండ చెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు,నాభిశిల, బొడ్రాయి ప్రతిష్ట కెసిడిఎస్ కమిటి సభ్యులు,దాతలు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

